జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 02 విశాఖపట్నం గురువారం 16 సెప్టెంబరు 2021 8 పేజీలు వెల : 5.00



## టీటీడీ పాలకమండలి సభ్యుల జాబితా విడుదల

తిరుమల, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: టీటీడీ కొత్త పాలకమండలిని ఏపీ ప్రభుత్వం నియమించింది. 25 మందితో టీటీడీ పాలకమండలిని ప్రభుత్వం నియమించింది. ఈ పాలకమండలిలో ఏపీ నుంచి నలుగురు తెలంగాణ నుంచి నలుగురు, తమిళనాడు నుంచి ముగ్గురు, కర్ణాటక నుంచి ఇద్దరు, మహారాష్ట్ర నుంచి ఒకరు స్థానం దక్కించుకున్నారు. ఎక్స్అఫిషియో సభ్యులుగా వైసీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి కొనసాగుతున్నారు. పాలకమండలిలో పారిశ్రామిక వేత్త మైహోం రామేశ్వరరావు, హేటిరో పార్ధసారధి రెడ్డి, మురంశెట్టి రాములు, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ముంబాయికి చెందిన రాజేశ్ శర్మ, ఇండియా సిమెంట్స్ శ్రీనివాసన్ రెండోవసారి సభ్యత్వాన్ని దక్కించుకున్నారు. వ్యాపారవేత్త మారుతి, ఆడిటర్ సనత్, యంయస్‌యన్ ల్యాబ్స్ జీవన్‌రెడ్డి, కోల్‌కతాకు చెందిన సౌరభ్ పాలకమండలిలో చోటు దక్కించుకున్నారు. మహారాష్ట్ర నుంచి శివసేనా కార్యదర్శి మిలింద్‌కు అవకాశం కల్పించారు. (మిగతా 2లో..)

### టెలికాం కంపెనీలకు...
# భారీ ఊరట
### నాలుగేళ్ల మారటోరియం కల్పిస్తున్నట్లు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: దేశీయ టెలికాం రంగానికి కేంద్ర ప్రభుత్వం భారీ ఉరటనిచ్చింది. ఆర్థిక సంక్షోభంలో ఉన్న టెలికం రంగానికి నాలుగేళ్ల మారటోరియం కల్పిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఉపశమన ప్యాకేజీలో భాగంగా సర్కారు సర్దుబాటు చేసిన స్థూల రాబడి బకాయిలతో సహా టెలికాం బకాయిలపై నాలుగు సంవత్సరాల మారటోరియంను వర్తింపజేసేందుకు కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. దీని వల్ల వేల కోట్ల స్పెక్ట్రమ్ బకాయిలు ఉన్న వొడాఫోన్-ఐడియాలాంటి టెలికం కంపెనీలకు పెద్ద ఊరట కల్పిస్తుందని బిజినెస్ వర్గాలు



అభిప్రాయపడుతున్నాయి. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుంచి అమలులోకి రానున్నట్లు కేబినెట్ తెలిపింది. మారటోరియం పొందినవారు సదరు మొత్తానికి ఎంసీఎల్ఆర్ ప్లస్2 శాతం వడ్డీని చెల్లించాల్సి ఉంటుంది. అంతే కాకుండా ఆటోమేటిక్ మార్గంలో టెలికాం రంగంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు కేబినెట్ అనుమతించింది. ఈ విషయమై కెబినెట్ సమావేశంలో టెలికాం మంత్రి మాట్లాడుతూ "సంస్కరణలు చాలా విస్తృతమైనవి. అవి నిర్మాణాత్మకమైనవి. ప్రస్తుతం తీసుకునే సంస్కరణలు నేడు, రేపు, భవిష్యత్‌లో మార్పును తీసుకువస్తాయి" అని అన్నారు.

### బహుజనులకు...
## ఉపాధి కల్పనే స్నేహ మాక్స్ లక్ష్యం
### చైర్మన్.డాక్టర్ కటికల శివభాగ్యారావు



విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి :విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటికరణ జరగబోతున్న నేపథ్యంలో విశాఖలో మరింత నిరుద్యోగం ఏర్పడనుందని స్నేహ మాక్స్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ కటికల శివభాగ్యరావు ఆందోళన వ్యక్తం చేశారు. బహుజనులకు ఉపాధి కల్పించడమే స్నేహ మాక్స్ లక్ష్యమని అన్నారు. విశాఖ స్నేహ కార్యాలయం సమావేశ మందిరం లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ నియామక సదస్సు జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా సంస్థ చైర్మన్ డాక్టర్ శివ భాగ్యరావు పాల్గున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడు తూ బహుజన సంస్థ లను మనకు మనమే నిర్మించుకోవాలన్నారు. స్నేహ మాక్స్ ముఖ్య ఉద్దేశ్యం నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యం ఆన్నారు. స్నేహ మాక్స్ లో ఇ. డి లుగా చేరి మీ కెరీర్ తో పాటుగా సమస్త యొక్క అభివృద్ధి మరియ బహుజనుల పురోభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు ఇందుకు సంబంధించి ప్రత్యేక శిక్షణను ఇస్తామన్నారు. నియిమితులైన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ కు నెలకు ముప్పై వేలు రూపాయలు జీతం ఇస్తామన్నారు..40 కోట్ల రూపాయల టర్నవర్ ఉందన్నారు. (మిగతా 2లో..)

### చంద్రబాబు వల్లే ...
# 'ఏ' గ్రేడ్ సంఘాలన్నీ 'సి' గ్రేడ్‌లోకి: జగన్
### వైఎస్సార్ చేయూత, ఆసరా పథకాలపై సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: 'గత ప్రభుత్వం మాఫీ చేస్తానని హామీ ఇచ్చి రుణాలు కట్టొద్దని పిలుపునిచ్చి మోసం చేసింది. ఈ నేపథ్యంలో ఆ రుణాలను అక్కాచెల్లెమ్మలు చెల్లించలేదు. చివరకు వడ్డీలు కూడా చెల్లించలేక తడిసి మోపెడై అక్కాచెల్లెమ్మల పరిస్థితి దారుణంగా మారింది. ఈ నేపథ్యంలో కట్టలేని ఆ రుణాలను నాలుగు దఫాలుగా ప్రభుత్వమే చెల్లిస్తోంది' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. 2016లో రద్దయిన సున్నావడ్డీ రుణాలను మళ్లీ తిరిగి పునరుజ్జీవింపచేసి, మహిళలను ఆదుకోవడమే కాకుండా వారి కాళ్ల మీద వాళ్లు నిలబడేట్టుగా ఐటీసీ, రిలయన్స్, అమూల్‌లాంటి దిగ్గజ కంపెనీలను భాగస్వాములను చేసి, వారికి వ్యాపార మార్గాలను చూపించింది. ఆసరా, చేయూత, సున్నా వడ్డీ రుణాల వంటి పథకాలతో నిజమైన మహిళా సాధికారితకు, ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం దారులు వేస్తోంది' అని తెలిపారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ వైఎస్సార్ చేయూత, ఆసరా పథకాలపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మొదటి విడత ఆసరా కింద దాదాపు 8 లక్షల పైచిలుకు డ్వాక్రా గ్రూపులకు రూ.6330.58 కోట్లు మహిళలకు ప్రభుత్వం అందించిందని వివరించారు. దాంతోపాటు రెండో విడత ఆసరా సన్నాహాకాలను అధికారులు వివరించారు. లబ్ధిదారుల జాబితాపై సామాజిక తనిఖీ పూర్తయిందని, గ్రామ సచివాలయాల్లో కూడా ఆ జాబితాలను ప్రదర్శించామని సీఎం జగన్‌కు అధికారులు చెప్పారు. ఆసరా, చేయూతల కింద మహిళల్లో సుస్థిర ఆర్థిక ప్రగతి కోసం చేపడుతున్న ఉపాధి మార్గాలు, వాటి అమలు కార్యక్రమాలను సీఎం సమగ్రంగా సమీక్షించారు.

## సీబీఐ కోర్టులో జగన్‌కు రిలీఫ్



హైదరాబాద్, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: సీబీఐ కోర్టులో సీఎం జగన్‌కు రిలీఫ్ దొరికింది. జగన్ బెయిల్ రద్దు పిటిషన్‌ను సీబీఐ కోర్టు కొట్టివేసింది. జగన్, ఎంపీ విజయసాయిరెడ్డి బెయిల్‌ను రద్దు చేయాలని వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణంరాజు సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే రఘురామ దాఖలుచేసిన ఈ పిటిషన్‌పై జూలై ఆఖరులో వాదనలు ముగిశాయి. తీర్పును అప్పటినుంచి కోర్టు రిజర్వు చేసింది. ముఖ్యమంత్రిగా తనకుండే అధికారాలను ఉపయోగించి.. జగన్ బెయిల్ షరతులు ఉల్లంఘిస్తున్నారని రఘురామ ఏప్రిల్ మొదటి వారంలో దాఖలు చేసిన పిటిషన్‌లో ఆరోపించారు. (మిగతా 2లో..)

## సంక్షేమ పాలనను పక్కదోవ పట్టించేందుకే కేసులు: సజ్జల



అమరావతి, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పాలనను పక్కదోవ పట్టించేందుకే రఘురామకృష్ణంరాజు కేసులు వేశారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. ఇలాంటి దురుద్దేశపూరితమైన కేసులను కోర్టులు కూడా స్వీకరించకూడదని అన్నారు. సుప్రీంకోర్టు కూడా పిల్‌లు దుర్వినియోగం కాకుండా చూడాలని సూచించిందని గుర్తుచేశారు. (మిగతా 2లో..)

## కిమ్‌కు క్వీన్ శుభాకాంక్షలు



ఉత్తర కొరియా, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: ఉత్తర కొరియా నియంత కిమ్ జొంగ్ ఉన్‌కు ఉత్తరం అందింది. బ్రిటన్ రాణి ఎలిజబెత్ 2 నుంచీ స్పెషల్ మెసేజ్ వచ్చింది. బెస్ట్ విషెస్ అందుకోమంటూ కిమ్‌కు, నార్త్ కొరియా ప్రజలకు మహారాణి సందేశం అందించింది. సాధారణంగా ఉత్తర కొరియాతో అంటిముట్టనట్టు ఉండే బ్రిటన్ నుంచీ ఇలాంటి మెసేజ్ ఎవ్వరూ ఊహించరు. (మిగతా 2లో..)

## ట్రిబ్యునల్‌లో నియామకాలపై సుప్రీంకోర్టు అసహనం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: ట్రిబ్యునళ్లలో నియామకాలపై ప్రభుత్వ తీరును తప్పుబడుతూ తీవ్రంగా మండిపడింది సుప్రీంకోర్టు. తాము చేసిన సిఫార్సుల నుంచి కొంత మందిని మాత్రమే తీసుకోవడంపై చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. రెండు వారాల్లో ట్రిబ్యునల్ నియామకాలు మొత్తం పూర్తవ్వాలని, ఎవరినైనా నియమించకపోతే కారణం చెప్పాలని ఆదేశించింది. మనది ప్రజాస్వామ్య దేశం. మీరు కచ్చితంగా చట్టాన్ని అనుసరించాల్సిందే అని చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ స్పష్టం చేశారు. ప్రభుత్వం అడిగినందుకే మేము కొవిడ్ పరిస్థితుల్లోనూ దేశమంతా తిరిగి 544 మందిని ఇంటర్వ్యూ చేశాం. అందులో నుంచి 11 మంది జ్యూడీషియల్ సభ్యులు, 10 మంది టెక్నికల్ సభ్యుల పేర్లు ఇచ్చాం. ఇంతమందిలో కొందరినే నియమించారు. మిగతా వాళ్ల పేర్లను వెయిటింగ్ లిస్ట్‌లో ఉంచారు అని రమణ అన్నారు. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ నియామకాలు చూశాను. మేము ఎక్కువ సిఫార్సులు చేశాం. కానీ అందులో నుంచి కొందరినే నియమించారు. ఇదేం ఎంపిక? ఇన్‌కమ్ ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌లోనూ అలాగే చేశారు. మీ నిర్ణయాలు చాలా అసంతృప్తి కలిగించాయి అని రమణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ స్పందిస్తూ.. కొన్ని సిఫార్సులను వదిలేసే అవకాశం ప్రభుత్వానికి ఉంటుందని అన్నారు. దీనికి రమణ తీవ్రంగా స్పందించారు. ఇది చాలా దురదృష్టకరం. మేము దేశమంతా తిరిగి ఇంటర్వ్యూలు చేశాము. మా టైమ్ వేస్ట్ చేసినట్లేనా? ప్రభుత్వం కోరితేనే కదా మేము చేసింది అని అన్నారు. ఈ అంశంపై సీజేఐతోపాటు జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ ఎల్ నాగేశ్వర్ రావ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరుపుతోంది. ప్రభుత్వానిదే తుది నిర్ణయమైతే సెలక్షన్ కమిటీకి ఉన్న విలువేంటని జస్టిస్ నాగేశ్వర్ రావ్ ప్రశ్నించారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# అందరూ చదవాలి, అందరూ ఎదగాలి అనే లక్ష్యం

**జాతీయ సేవా అమృతమూర్తి అవార్డు గ్రహీత, ట్రస్ట్ చైర్మన్ కర్పూరపు మురళీకృష్ణ స్పష్టీకరణ**





చీరాల(ఒంగోలు) సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: : బాగుండటం అంటే.... తానొక్కడే బాగోవడం కాదని.... తన చుట్టూ ఉన్న పది మంది బాగోవడం అని తెలుగు సినిమా లో పాపులర్ హీరో సూపర్ స్టార్ మహేష్ బాబు పై డైలాగ్ చెప్పడంతో తెలుగు రాష్ట్రాలు రెండు చప్పట్లతో మారుమోగాయి. ఈ సినిమా డైలాగ్ నే అన్వయించుకుని తనకు తెలిసిన, తనకు అందివచ్చిన సమాచారం మేరకు అందరూ బాగుండేలా చేయడమే లక్ష్యంగా, పేద విద్యార్థుల ఉన్నత చదువులు జీవిత ధ్యేయంగా స్వార్థ చింతనకు తావులేకుండా ముందడుగు వేస్తున్న శ్రీ తులసి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ కర్పూరపు మురళీకృష్ణ చేస్తున్నసేవలు నేటితరానికి ఆదర్శనీయం. సామాన్యమైన సగటుకుటుంబంలో జన్మించినప్పటికీ అత్యున్నతవిద్యన భ్యసించి, సాధించిన ఉద్యోగాలను సైతంకాదనుకొని, ప్రతిభగల విద్యార్థులకు పేదరికం అడ్డుకారాదని గొప్ప అక్షరయజ్ఞం చేపట్టిన కర్పూరపుమురళీకృష్ణ సేవలకు సలాం.

– వెనకడుగు వేయవద్దని తల్లి చెప్పిన మాటలే వేదంగా..

కోటీశ్వరులు సైతం కరోనా మహమ్మారి ప్రపంచాన్ని గడగడలాడించిన సందర్భంలో అయినవారికి, ఆత్మీయులకు దూరంగా పారిపోయి తమని తాము సంరక్షించుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ఉపాధి కోల్పోయిన చిరుద్యోగులు, అన్నార్తులు, వికలాంగులు, కన్నబిడ్డల చే నిరాదరణకు గురైన తల్లిదండ్రులు, అనాథలు, నిరుపేదలు ఆకలితో అలమటించరాదని ఓ బృహత్తర ప్రణాళిక తో బియ్యం, నిత్యావసరాలను మురళీకృష్ణ అందించారు. ఇతరులకు సాయం చేయడంలో ఏ క్షణంలో నువ్వే వెనకడుగు వేయవద్దని తన తల్లి చెప్పిన మాటలే వేదంగా మురళీకృష్ణ ఈనాటికీ ఆచరిస్తున్నారు. దానంలో, దాతృత్వంలో మురళీకృష్ణ వామచేతికి ఎముక లేదంటే అతిశయోక్తి కాదు. పూర్తిగా స్వార్థచింతన తో నిండిన నేటి సమాజంలో యువకుడైన కర్పూరపు మురళీకృష్ణ ఎంతో పరిణితి గల యోగిలా, మహర్షిగా, సామాజిక వేత్తగా, ఇతరులకు సాయం చేయడమే జీవిత పరమావధిగా భావించి కార్యాచరణ రూపొందించడం పట్ల పలువురు సామాజికవేత్తలు, పలువురు సంఘ సేవకులు, పలు ప్రజా సంఘాల నేతలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

– నిరుపేదలకు శాశ్వత సాయం చేయడమే మురళి కృష్ణ లక్ష్యం

ఎవరో వస్తారు... ఏదో చేస్తారు... అని ఎదురు చూడడం కంటే, తనవంతుగా నిరుపేదలకు శాశ్వత సాయం చేయడమే తన ముందున్న లక్ష్యం గా, సన్నిహితులతో మురళి కృష్ణ అనేక సందర్భాలలో చెప్పడం విశేషం. ప్రతిభ గల పేద విద్యార్థిని విద్యార్థులకు, తల్లిదండ్రులను కోల్పోయిన వారికి, ఎటువంటి ఆధారమూ లేని విద్యార్థులకు, శ్రీ తులసి ఎడ్యుకేషన్ గైడెన్స్ అండ్ ట్రస్ట్ ద్వారా, 500 పైగా విద్యార్థులకు ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్, ఎంబీఏ వంటి కోర్సుల్లో ఉచితంగా విద్యను అభ్యసించేందుకు కళాశాలల ఫీజులు, చదువుకునేందుకు పుస్తకాలు, బ్యాగులు, విద్యార్థుల సామాగ్రి, ఏకరూప దుస్తులు, హాస్టల్ వసతి పూర్తిగా ఉచితంగా అందజేస్తున్నారు.

– సేవ్ గర్ల్ సేవ్ నేషన్ అనే నినాదంతో పలు అవగాహన సదస్సులు, కార్యక్రమాలు

మురళీకృష్ణ సేవలు ఇక్కడితో ఆగక, సేవ్ గర్ల్ సేవ్ నేషన్ అనే నినాదంతో పలు అవగాహన సదస్సులు కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతోమంది పేద మహిళలకు తమ ట్రస్టు తరపున అనేక కార్యక్రమాలు చేపట్టారు. సామూహిక శ్రీమంతాలు,నెలలు నిండిన మహిళలకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక చేయూత అందించడంతో పాటు, పాఠశాల, కళాశాలలో విద్యనభ్యసిస్తున్న బాలికలకు ఉచితంగా సానిటరీ నేప్కిన్లు అందిస్తున్నారు. రెండు వేల మంది నిరుపేద కుటుంబాలకు కరోనా మహమ్మారి విలయతాండవం చేసిన సందర్భంలో బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేశారు. నిత్యం అన్నదానాలు కొనసాగించారు. గ్రామీణులకు శానిటైజర్లు, ఫేస్‌మాస్క్ లను, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కరోనా సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను పూర్తి స్థాయిలో వివరిస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ప్రముఖులతో నిర్వహింపచేశారు.

– జాతీయ సేవా అమృతమూర్తి అవార్డ్:

శ్రీ తులసి ఎడ్యుకేషన్ గైడెన్స్ అండ్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న పలు రకాల సేవలకుగానూ ట్రస్ట్ చైర్మన్ కర్పూరపు మురళీకృష్ణ కు పలు స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా, జాతీయ అమృతమూర్తి సేవా అవార్డు తో ఘనంగా సత్కరించారు. నిస్వార్థ సేవలు ఎల్లవేళలా తగిన గుర్తింపు పొందుతాయి అని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కొనియాడారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ, తన చిన్ననాడు తల్లి చెప్పిన మాటలు ఇప్పటికీ వేదమంత్రాలుగా చెవిలో సంగీతధ్వనులు గా వినిపిస్తాయి అని అన్నారు. ఆకలిగొన్న వారికి అన్నం పెట్టాలి.... ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి ఈ మాటలే తన తల్లి తనకు అందించిన వేదమంత్రాలు... ఆస్తిపాస్తులు గా మురళీకృష్ణ గర్వంగా పేర్కొన్నారు. తను చదువుకునే రోజుల నుండి స్వామి వివేకానంద, మదర్ తెరిసా, ఏపీజే అబ్దుల్ కలాం వంటి ఎందరో మహా నేతలు.... వారి జీవితాలు... జీవన విధానమే తనకు ఆదర్శనీయమని పేర్కొన్నారు.

– సాయం కోరి వచ్చే విద్యార్థులు, వారి శ్రేయోభిలాషులు సంప్రదించవచ్చు

తన నుండి సాయం కోరి వచ్చే విద్యార్థులు, వారి శ్రేయోభిలాషులు 86397 79905 సెల్ నెంబర్ లో సంప్రదించవచ్చన్నారు. అన్ని వేళలా అన్నార్తులు, అభాగ్యులు, నిరుపేదలు, విద్యార్థులకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా మురళీకృష్ణ హామీ ఇచ్చారు. మనిషిగా జన్మించినందుకు తోటి మనిషికి సాయం చేయడం తన లక్ష్యమని.... అమ్మ చెప్పిన మాట తూచా తప్పక పాటించి మానవత్వం చాటుకోవడమే ధ్యేయంగా మురళీకృష్ణ వివరించారు.







## డాక్టర్ అప్పారావు కు శుభాకాంక్షలు తెలిపిన స్నేహ మాక్స్

విశాఖపట్నం, సెప్టెంబర్ 15 (ప్రజాపాలన ప్రతినిధి,) :ఆంధ్రా మెడికల్ కాలేజీ , మైక్రో బాయాలజీ విభాగం పూర్వపు విభాగం అధిపతి డాక్టర్ పెద్ద పల్లి అప్పారావుకు స్నేహ మాక్స్ విశాఖపట్నం ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపింది. ఆంధ్ర విశ్వ విద్యాలయం టి. ఎల్. ఎన్. సభా హాలు లో జరిగిన ఒక కార్యక్రమం లో విశాఖపట్నం సిటిజెన్ ఫోరమ్ వైద్య రంగం లో డాక్టర్ అప్పారావు విశేష కృషి చేసినందుకు ఘనంగా సన్మానించింది. విద్యారంగం లో ఉత్తమ సేవలు అందిస్తున్న కె. పి. బి. శ్రీధర్ ను వి సి ఎఫ్ సన్మానించింది.డాక్టర్ అప్పారావు కు ఈ సన్మానం జరిగినందుకు స్నేహ మాక్స్ సి. ఇ. వో. జి. మనోరంజన్, కెనరా బ్యాంకు రిటైర్డ్ సీనియర్ మేనేజర్ అల్లాడి పున్నారావు, చోడవరం మాస్టర్ కీ ఛానల్ డైరెక్టర్ పి. పార్వతి,ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ అప్పారావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఆంధ్ర విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి. వి. జి. డి ప్రసాద్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కూన కాళిదాస్,వి. సి. ఎఫ్. అధ్యక్షులు ఎం. సత్యప్రసాద్, వి సి. ఎఫ్. ఫౌండర్ సెక్రటరీ పి. వెంకటరవు, కోశాధికారి గుప్తా,భువనేశ్వర్ ఆర్. పి. ఎఫ్. డి. ఐ. జి. పి. శాంతారం సినీ ప్రొడ్యూసర్ పి. ఎన్. తిలక్,, నగర ప్రముఖులు పెద్ద సంఖ్య లో పాల్గున్నారు.

బహుజనులకు...

## ఉపాధి కల్పనే స్నేహ మాక్స్ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

మహిళలకు గ్రూప్ ఫైనాన్స్ ను స్నేహ మాక్స్ అందిస్తుందన్నారు. బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తే 14 ఏళ్ళ కు డబుల్ అవుతుందని, అదే స్నేహ మాక్స్ లో డిపాజిట్ కేవలం ఏడేళ్ల కె డబల్ అవుతుందన్నారు. ఇప్పటివరకు స్నేహ మాక్స్ ద్వారా 30 లక్షల మంది బహుజనులు లబ్ది పొందారు. ఈ చర్చా కార్యక్రమం లో స్నేహ మాక్స్ సి. ఇ. వో. మనోరంజన్, మాక్స్ డైరెక్టర్స్ గూడురు సీతామహా లక్ష్మి, పి. ఎమ్. రాజు, అల్లాడి పున్నారావు,మాటూరి శ్రీనివాసరావు, డాక్టర్ వెంకటేశ్వర రావు, హెచ్. పి. ఎల్. రామారావు లు ప్రసంగించారు. అనంతరం అభ్యర్థులు అడిగిన పలు ప్రశ్నలు,సందేహాలను సంస్థ యాజమాన్యం నివృత్తి చేసింది.

## టీటీడీ పాలకమండలి సభ్యుల జాబితా విడుదల

(మొదటి పేజీ తరువాయి)

టీటీడీ పాలక మండలి జాబితా

ఏపీ నుంచి పోకల అశోక్ కుమార్, మల్లాడి క్రిష్ణారావు, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, గొర్ల బాబూరావుతెలంగాణ నుంచి జూపల్లి రామేశ్వరావు, రాజే శర్మ, పార్థసారథి రెడ్డి, కల్వకుర్తి విద్యాసాగర్ తమిళనాడు నుంచి శ్రీనివాసన్, ఎమ్మెల్యే నందకుమార్, కన్నయ్యకర్ణాటక నుంచి ఎమ్మెల్యే విశ్వనాథ్‌రెడ్డి, శశిధర్ మహారాష్ట్ర నుంచి శివసేనా కార్యదర్శి మిలింద్?కు అవకాశం

## సంక్షేమ పాలనను పక్కదోవ పట్టించేందుకే కేసులు: సజ్జల

(మొదటి పేజీ తరువాయి)

ఈ కేసును అడ్డు పెట్టుకుని వాళ్లు చేసిన విషప్రచారం అంతాఇంతా కాదని పేర్కొన్నారు. ఎల్లో మీడియా అసంబద్ధమైన చర్చలు పెట్టిందని సజ్జల ఆగ్రహం వ్యక్తం చేశారు. 'వారి పైత్యం పతాక స్థాయికి చేరింది.. చివరకు న్యాయమే గెలిచింది' అని ఆయన బుధవారం నాటి మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు. ఇలాంటి దుష్ప్రచారాలపై కోర్టులు కూడా దృష్టి సారించాలని సజ్జల విజ్ఞప్తి చేశారు. దురుద్దేశపూరితమైన ప్రచారాలను సూమోటోగా తీసుకోవాలని కోరారు.

## సీబీఐ కోర్టులో జగన్‌కు రిలీఫ్

(మొదటి పేజీ తరువాయి)

బెయిల్ రద్దుచేసి ఆయనపై ఉన్న కేసులను శరవేగంగా విచారించాలని కోరారు. సీఎం హోదాలో జగన్ వివిధ కారణాలు చెబుతూ, కోర్టుకు హాజరు కాకుండా డుమ్మా కొడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. మరోవైపు వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి బెయిల్ కూడా రద్దు చేయాలని రఘురామ పిటిషన్ దాఖలు చేశారు.

## కిమ్‌కు క్వీన్ శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

కానీ, కొరియా జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బ్రిటన్ రాణి ఎలిజబెత్ శుభాకాంక్షలు తెలిపారు. బకింగ్‌హామ్ ప్యాలెస్ అధికార ప్రతినిధి స్వయంగా ఈ విషయాన్ని ధృవీకరించారు. కిమ్‌కు క్వీన్ పంపిన సందేశం పాఠాన్ని బ్రిటన్ అధికార పత్రిక రోడాంగ్ సిన్మన్ న్యూస్ పేపర్లో పబ్లిష్ చేశారు. "డెమోక్రాటిక్ పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ కొరియా ప్రజలు తమ జాతీయ దినోత్సవాన్ని జరుపుకుంటోన్న వేళ, వారి చక్కటి భవిష్యత్తుకు, నా శుభాభినందనలు" అంటూ రాణి పేర్కొన్నారు. కిమ్ ఉక్కు పిడికిలో ఉన్న నార్త్ కొరియాని ప్రత్యేకంగా 'డెమోక్రాటిక్ పీపుల్స్ రిపబ్లిక్' అనటం మనం కొసమెరుపుగా భావించవచ్చు!

## పారిశుధ్య మెరుగుదలకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి



చీరాల(ఒంగోలు) సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: : చీరాల మున్సిపల్ పరిధిలో,పారిశుధ్య పరిస్థితి ఇబ్బంది కరంగా ఉందని, డెంగ్యూ జ్వరాలు ప్రబలు తున్నందున, పారిశుధ్య మెరుగుదలకు తగిన చర్యలు యుద్ధప్రాతిపదికన తీసుకోవాలని, మున్సిపల్ కమిషనర్ కు బిజెపి నాయకులు వినతి పత్రం అందించారు.ఇప్పటికే సుమారు 50కి పైగా కేసులు నమోదైనట్లు తెలిసిందని, కావున మురుగు కాలువల పూడికతీత, ప్రతి ప్రాంతాలలో బ్లీచింగ్ చల్లించటం వంటి చర్యలు చేపట్టి, పారిశుధ్య మెరుగుదలకు కృషి చేయాలని వారు కోరారు.వినతిపత్రం అందించిన వారిలో బిజెపి నాయకులు పింజల భరణి రావు, శంకరశెట్టి నాగేశ్వరరావు,అరవపల్లి కుమార్,పింజల లలితానందప్రసాద్,మువ్వల రామచంద్రరావు,బిట్రా శ్రీను, స్వర్గంవేంకటేశ్వర్లు, మేడికొండభరణీరావు,తదితరులు ఉన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ




చీరాల(ఒంగోలు) : సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురు రోడ్ లో గల, చైతన్య మనోవికాస రిహాబిలిటేషన్ సెంటర్ లో, దాత అద్దెపల్లి వీణ జన్మదిన సందర్భంగా, ఆమె ఆర్థిక సహకారంతో , నిత్యావసరాలు, సింటెక్స్ 500 లీటర్ల వాటర్ ట్యాంక్ లను రోటరీ సభ్యులు అందజేశారు. మనోవికాస రిహాబిలిటేషన్ సెంటర్ లో ఉంటున్న 25 మంది పిల్లలకు, 50 కిలోల బియ్యం, రెండు కిలోల కందిపప్పు, రెండు లీటర్ల నూనె ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు.అద్దెపల్లి వీణ ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని, రిహాబిలిటేషన్ సెంటర్ నిర్వాహకులు, సెంటర్ లో ఉంటున్న సిబ్బంది ప్రార్థన చేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, సెక్రటరీ పోలుదాసు రామకృష్ణ, కోశాధికారి బి.బాలగోకుల్ కుమార్, యం.వి.రామారావు, చీరాల కృష్ణమూర్తి, వెంకన్నబాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి నందు "ఇంజినీర్స్ డే " వేడుకలు



చీరాల(ఒంగోలు) సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: :సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల" ఇంజినీర్స్‌డే" సందర్భముగా భారత రత్న సర్. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ యస్.లక్ష్మణరావు లు, సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలియజేశారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల 2001 లో స్థాపించబడి గత 20సం॥ఎలుగా ఇంజినీరింగ్ విద్యార్థులకు ఎనలేని సేవలను అందజేస్తున్నది. 40 ఎకరాలకు పైగా విస్తీర్ణములో నిర్మంచబడిన విశాలమైన భవనాలతో, అత్యంత అధునికమైన ప్రయోగశాలలు మరియు లైబ్రరి సౌకర్యాలను విద్యార్థులకు పరిపూర్ణ విద్యను అంద జేస్తున్నది. 9 అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్, 5 పి.జి ప్రోగ్రామ్స్., యం.బి.ఎ మరియు యం.సి.ఎ బి.ఫార్మసి. యం.ఫార్మసి, పాలిటెక్నిక్ లో 4 కోర్సులను విద్యార్థులకు అందజేస్తున్నది.కళాశాల ప్రధాన అధ్యాపకులు డా. మొయిద వేణుగోపాల రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో డా. మోక్షగుండం విశ్వేశ్వరయ్య 160 జయంతి సందర్భముగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా డా. మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశానికి చేసిన సేవలను కొనియాడారు. డా.మోక్షగుండం విశ్వేశ్వరయ్య, భారత దేశంలోని అత్యంత ప్రముఖమైన ఇంజినీర్లలలో ఒకరని కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని, ఇంజనీర్లు దేశానికి తమ సేవలను అందజేయాలని కోరారు. ఆయన దేశానికి చేసిన సేవల ద్వారా అంతర్జాతీయముగా పేరు ప్రఖ్యాతులను గడించారని తెలిపారు.మోక్షగుండం విశ్వేశ్వరయ్యని ఆదర్శముగా తీసుకుని, విద్యార్థులు తమ లక్ష్యాలను తామే నిర్దేశించుకొని, తగిన రీతిలో కృషిని సల్పి ఉన్నత స్థాయిలో స్థిరపడి, దేశానికి సేవలు అందించాలని, తద్వారా భారత దేశాన్ని ప్రపంచ దేశాలలో ఉన్నత స్థాయిలో నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో కళాశాల డా.సి.సుబ్బారావు, డైరక్టర్, (అక్రిడిటేషన్స్), వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు డా.మోక్షగుండం విశ్వేశ్వరయ్య పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమమునకు , వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు హాజరైనారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన ... ఎంపీడీఓ



కావలి సెప్టెంబర్ 15 ప్రజాపాలన ప్రతినిధి :కావలి రూరల్ మండల పరిధిలోని చెంచు గాని పాలెం గ్రామ సచివాలయం ను స్థానిక ఎంపిడిఓ వెంకట సుబ్బారావు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి సచివాలయ సిబ్బంది యొక్క బయోమెట్రిక్ విధానాన్ని పరిశీలించారు. అక్కడ ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో అలసత్వం వహిస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంక్షేమ పథకాల అమలుపై అక్కడే ఉన్న వాలంటీర్లతో కూడా సమావేశం నిర్వహించారు . సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ప్రజలకు ప్రతి ఒక్క సంక్షేమ పథకం గురించి తెలియజేయవలసిందిగా వాలంటీర్లలకు ఆదేశించారు. తాగునీటి సరఫరా గురించి ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంచినీళ్లు శుభ్రపరచి సరఫరా చేయవలసిందిగా ఆదేశించారు. సచివాలయంలో పలు రిజిస్టర్లను రికార్డులను తనిఖీ చేశారు. సచివాలయ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాలమ్మ పంచాయతీ కార్యదర్శి రమాదేవి సచివాలయ సిబ్బంది వాలంటరీలు పాల్గొన్నారు.



## టీడీపీ కార్యకర్తల అక్రమ అరెస్టులను సహించేది లేదు: డా.చదలవాడ అరవింద బాబు

నరసరావుపేట, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: రొంపిచర్ల మండలం పరగటిచర్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థి మరియు కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి రొంపిచర్ల పోలీస్ స్టేషన్లో ఉంచిన విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న డా.చదలవాడ హుటాహుటిన రొంపిచర్ల పోలీస్ స్టేషన్ కు చేరుకొని తమ కార్యకర్తలను విడిచి పెట్టేంత వరకు కదిలేది లేదని పోలీస్ స్టేషన్లో మొండికేశారు. తమ కార్యకర్తలను అక్రమంగా అరెస్టులు చేస్తే సహించేదే లేదని పోలీస్ అధికారులకు స్పష్టం చేశారు. మా ప్రభుత్వంలో వైస్సార్ కార్యకర్తల పై,నాయకుల పై ఇలా అక్రమ కేసులు పెడితే ఈ రోజు వారు సంతోషంగా ఉండేవారా అని పోలీసులను ప్రశ్నించారు. తమ నాయకులు,కార్యకర్తల జోలికి ఎవరొచ్చినా సహించబోమని తమ కార్యకర్తలను తాము కంటికి రెప్పవలె రక్షించుకుంటామని స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి పల్లెల్లో ప్రశాంత వాతవరణాన్ని ఫ్యాక్షనిజంగా మార్చాలని చూస్తున్నారని నరసరావుపేట నియోజకవర్గంలో హత్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయని పల్లెల్లో శాంతియుత వాతావరణం కలిగే విధంగా పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. శాంతి భద్రతలను రక్షించాల్సిన పోలీసులు వైసీపీ నేతలతో కుమ్మక్కై తప్పుడు కేసులు, అక్రమ అరెస్టులతో టిడిపి నాయకులు,కార్యకర్తలను వేధిస్తున్నారు. పోలీసులు ఎమ్మెల్యే కోసం కాకుండా ప్రజల కోసం పని చేయాలని డా.చదలవాడ విజ్ఞప్తి చేశారు. తప్పుడు కేసుల కు తగిన మూల్యం చెల్లించక తప్పదు, తప్పు చేసిన వారిని గుర్తు పెట్టుకుంటాను అని హెచ్చరించారు.

## మంత్రి కొడాలి నానిని కలిసిన ఎచ్చెర్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు

### నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులపై చర్చ



గుడివాడ, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: శ్రీకాకుళం జిల్లా విజయనగరం పార్లమెంట్ పరిధిలోని ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ఇన్ఛార్జి మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ను మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని మాజీ ఎంపీపీ బల్లాడ జనార్ధనరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు సనపల నారాయణరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుగుళ్ళ శంకరరావులు కలిసి నియోజకవర్గంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులను వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులంతా సమన్వయంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేశామని తెలిపారు. సీఎం జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలను అర్హులందరకీ అందేలా చూస్తున్నామన్నారు. వైసీపీ ఆవిర్భావం నుండి పనిచేస్తున్న నాయకులందరికీ సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీపీ పదవి, అంగన్వాడీ పోస్టుల భర్తీ తదితరాలపై నాయకులు మంత్రి కొడాలి నానితో చర్చించారు.

## ఉప్పలమ్మ తల్లి సంబరాలకు రావాలంటూ మంత్రి కొడాలి నానికి ఆహ్వానం



గుడివాడ, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: కోరిన కోరికలు తీర్చే ఉప్పలమ్మ తల్లి సంబరాలకు రావాలంటూ సుధాకర్ - స్వాతి దంపతులు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ను ఆహ్వానించారు. బుధవారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని వైసీపీ నేత వడ్లాని సుధాకర్ - స్వాతి దంపతులు కలిశారు. ఈ సందర్భంగా వడ్డాని సుధాకర్ మాట్లాడుతూ ఈ నెల 18, 19 తేదీల్లో గుడివాడ పట్టణంలోని రాజేంద్రనగర్ 7 వ లైన్లో ఉన్న నివాసంలో గత మూడేళ్ళుగా ఉప్పలమ్మ తల్లి పూజలను నిర్వహించడం జరుగుతోందన్నారు. శక్తి స్వరూపిణి, ఆదిశక్తిగా అవతరించిన ఉప్పలమ్మ తల్లి చల్లని చూపులు సిరి సంపదలకు నిలయం అవుతుందన్నారు. భక్తులను కాచి కాపాడే ఉప్పలమ్మ తల్లి ఆయురారోగ్యాలను అందిస్తుందని చెప్పారు. ఈ పూజా కార్యక్రమాలకు రావాలని వడ్లాని దంపతులు మంత్రి కొడాలి నానిని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషణ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా బాబ్జి, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, వైసీపీ రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, మాజీ కౌన్సిలర్ మల్లిపూడి శ్రీనివాస చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో ఘనంగా జరిగిన సురా పురస్కార ప్రధానోత్సవం

## డప్పు రమేష్, అనిశెట్టి రజితలకు పురస్కారాలు బహుకరణ





విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి :విశాఖలో ప్రముఖ మానవతా వాది, హేతువాది పేరిచర్ల సుబ్బరాజు (సు రా ) తృతీయ వర్ధంతి సందర్బంగా సురా సాహిత్య సామాజిక సేవా పురస్కార ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ఈ సభా కార్యక్రమానికి సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్టీ చైర్ పర్సన్ డాక్టర్ గూడూరు సీతా మహాలక్ష్మి సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశాబ్ద కాలం పైగా సావిత్రి బాయి పూలే చారిటబుల్ ట్రస్ట్ అనేక సేవా సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతూ వస్తుందన్నారు. ఈ ఏడాది సురా సాహిత్య పురస్కారాన్ని సామాజిక రంగం విశిష్ట సేవలను అందిస్తున్న డప్పు రమేష్ కు, అనిశెట్టి రజిత కు అందించడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అణగారిన బతుకు చీకటి బిలాల నుంచి మంచి వెలుగు శిఖరాలకి నడిపించే సోపానం లా తన బతుకును మలుచుకున్న ప్రజా కవి, ప్రజా గాయకుడు డప్పు రమేష్ అని పేర్కొన్నారు. డిగ్రీ పట్టా పుచ్చుకొని శ్రమ జీవుల హక్కుల సాధన కై గల మెత్తిన గొప్ప గాయకులు డప్పు రమేష్ అని అన్నారు. సాహిత్యం, సమాజ హితం అనే ఉచ్వాస, నిశ్వసలు గా ప్రజా ఉద్యమాలకు బాటలు వేస్తున్న గొప్ప రచయిత్రి అనిశెట్టి రజితలకు సురా పురస్కారాలను అందచేయడం తమ సంస్థ పని తీరుకు నిదర్శనం అన్నారు. వీరి ఇద్దరు విశిష్ట అతిథులుగా హాజరు అయ్యారు. ఆత్మీయ అతిథులుగా డాక్టర్ ఎస్. విజయ్ కుమార్, ప్రొఫెసర్ ఆనంద్ స్వరూప్, డాక్టర్ కె. బాబు రావు, ఆంధ్రా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ బి. ప్రసాద్ రావు హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. రుద్రమ పబ్లికేషన్ వారి,'కరోనా కాలం కథలు 'పుస్తకాన్ని పి. లక్ష్మి కాంతమ్మ ఆవిష్కరించారు.సీనియర్ అడ్వకేట్ జహ ఆరా పుస్తక పరిచయం చేశారు.డప్పు రమేష్ బృందం చే సా %శీ%స్మృతిక గేయాలను ఆలపించారు. శరీర దాతలకు అభినందన పత్రాలను అందజేశారు. అతిథులకు నగదు పురస్కారాలను అందజేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్ కూన కాళిదాస్ (ఏ యూ ), పాటల తూటా ఉదయ్ భాస్కర్, పి. శ్రీ హరి రాజు, డి. స్వర్ణ శైలజ, జి. కన్యాకుమారి, ఎన్. బాబురావు, సాహిత్య అభిమానులు, సామాజిక కార్య కర్తలు పెద్ద సంఖ్య లో పాల్గున్నారు.

# పేదలకు నేరుగా సంక్షేమ పథకాలను అందించేందుకు కార్పోరేషన్ల ఏర్పాటు

## మంత్రి కొడాలి నానిని కలిసిన గొట్టిపాటి హరీష్



గుడివాడ, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: పేదలకు నేరుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేందుకు కార్పోరేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. బుధవారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని ఏపీ కమ్మ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ గొట్టిపాటి హరీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నానికి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గొట్టిపాటి హరీష్ మాట్లాడుతూ కమ్మ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ను సీఎం జగన్మోహనరెడ్డి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్పోరేషన్కు చైర్మన్, డైరెక్టర్ల నియామకం జరిగిందని, ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనిచేస్తామని చెప్పారు. అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ కమ్మ సామాజిక వర్గంలోనూ పేదలకు కూడా ప్రభుత్వం అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రత్యేక కార్పోరేషను ఏర్పాటు చేసిందని చెప్పారు. ఈ కార్పోరేషన్ ద్వారా ప్రభుత్వ పథకాలను అందజేయడం జరుగుతుందన్నారు. కార్పోరేషన్ పదవులు పొందిన వారు క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. సీఎం జగన్మోహనరెడ్డి ఆశయాలకనుగుణంగా కార్పోరేషన్ పనిచేయాలని సూచించారు. 52 శాతం పదవులను మహిళలకు కేటాయించారని తెలిపారు. అన్ని ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. అమ్మ ఒడి పథకంలో తల్లుల ఖాతాల్లోనే డబ్బులు జమ చేస్తున్నారని చెప్పారు. వైఎస్సార్ చేయూత, ఆసరా పథకాల ద్వారా మహిళలను ఆర్ధికంగా బలోపేతం చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పథకాలను అందుకుని పేదలందరూ ఉన్నతంగా ఎదగాలన్నది సీఎం జగన్మోహనరెడ్డి లక్ష్యమని చెప్పారు. ప్రతిపక్షనేతగా ఉండగా చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజల కష్టాలను దగ్గరగా చూశారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆయా సమస్యలకు పరిష్కార మార్గాలను వెతికి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చడం జరుగుతోందని చెప్పారు. దీనిలో భాగంగానే కమ్మ సామాజిక వర్గంలోని పేదలకు ప్రభుత్వ పథకాలను అందించేందుకు కార్పోరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి కొడాలి నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషణ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా బాబ్జి, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, వైసీపీ రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, మాజీ కౌన్సిలర్ మల్లిపూడి శ్రీనివాస చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి చెక్కులు అందజేసిన రూరల్ ఎస్పీ విశాల్ గున్నీ



గుంటూరు, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: లిఎస్పీ చేతుల మీదుగా రోడ్డు ప్రమాదములో మరణించిన హోంగార్డు కుటుంబానికి చెక్కు ను అందజేసిన రూరల్ ఎస్పీ విశాల్ గున్ని సహెూద్యోగి కుటుంబానికి చేయూత నిచ్చిన సహచర హెూంగార్డులు.గుంటూరు రూరల్ జిల్లా పిడుగురాళ్ల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ,13/04/ 2021 తేదీన జరిగిన లిరోడ్డు ప్రమాదంలో మరణించిన ప్రసాద్ నాయక్ కుటుంబానికి చేయూతలి అందించడం కోసం రూరల్ జిల్లాలో పనిచేస్తున్న హెూమ్ గార్డులు అందరూ కలసి తమ ఒక రోజు వేతనాన్ని లిఆయన సతీమణి శ్రీదేవి భాయ్ కి ఎస్పి చేతుల మీదుగా రూ 5,28,240/- ల చెక్కును అందచేయడంలి జరిగినది.మరణించిన హెూమ్ గార్డు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి, ఆ కుటుంబానికి ఏ కష్టం వచ్చిన పోలీస్ శాఖ అండగా ఉంటుంది అని ఎస్పీ తెలిపారు.తమ సహెూద్యోగి కుటుంబానికి చేయూత అందించిన గుంటూరు రూరల్ హెూంగార్డులను ఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమములో ఎస్పీ తో పాటు హెూమ్ గార్డు ఆర్ఐ రవి కిరణ్ కూడా పాల్గొన్నారు.

### అశ్రం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం



ఏలూరు, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: ఏలూరు పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు బైపాస్ రోడ్ లోని ఆశ్రమ ఆసుపత్రి బైపాస్ త్రిచక్ర సంఘం అధ్యక్షుడు నక్కా రాము వినాయక విగ్రహా ఆవిష్కరణ,వినాయక చవితి ముగింపు ఉత్సవాల్లో భాగంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆటో యూనియన్ సంఘం అధ్యక్షుడు నక్కా రాము మాట్లాడుతూ సంఘం గౌరవ అధ్యక్షులు అప్పారావు, సంఘం మాజీ అధ్యక్షులు పాపారావు,సలహాదారు ఆనంద్, ఉపాధ్యక్షుడు తిప్పాని ఈశ్వరరావు, జాయింట్ సెక్రటరీ ప్రసాద్, సంఘం సభ్యులు ఎస్. రవి, ఏం బసవయ్య, శ్రీను, ఆటో కార్మికులు అందరినీ కలుపుకొని ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమం బైపాస్ బైపాస్ ఆటో యూనియన్ అధ్యక్షుడు నక్కా రాము మాట్లాడుతూ ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ఆసుపత్రి వైద్యులు డాక్టర్ చలపతిరావు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆశ్రం బైపాస్ ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించడం కోసం, ఆటో కార్మికుల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఆ సమస్యను పరిష్కరిస్తానని యూనియన్ అధ్యక్షుడు నక్కా రాము వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి సహకరించిన సోదర ఆటో యూనియన్ సభ్యులకు, ఆటో కార్మికులకు సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB | SNEHA MACS

**స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్**

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 16,సెప్టెంబరు 2021

# మరో విద్యుత్ షాక్...!

వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ పెద్దలు, అధికారులు తమ పాలనలో... ప్రయివేటు సంస్థల దోపిడీ అరికట్టామని, పంపిణీ నష్టాలు తగ్గించామని గొప్పలు చెబుతూ...మళ్లీ తమ పాలనలోనే 2019-20, 2020-21 సంవత్సరాలకు లోటు వచ్చిందనే సాకుతో ట్రూ అప్ చార్జీల పోటుకు రంగం సిద్ధం చేయడం శోచనీయం. ఈ ప్రభుత్వం కూడా గత రెండు సంవత్సరాల కాలంలో కనపడకుండా కస్టమర్ చార్జీలు, స్లాబుల మార్పిడి ఇతర రూపాలలో విద్యుత్ భారాలు మోపింది. ఇది తాజా భారం. ఈ నెల వచ్చిన కరెంట్ బిల్లులతో ప్రజలు ఖంగుతిన్నారు. ఇప్పుడు వాడుతున్న విద్యుత్‌పై అదనంగా ప్రతి యూనిట్‌కు రూ.1.23 పైసలు (శ్రీకాకుళం నుండి పశ్చిమ గోదావరి జిల్లాల వరకు యూనిట్‌కు 45 పైసల చొప్పున) అదనంగా కలిపి బిల్లులు ఇస్తున్నారు. 2014 సంవత్సరం నుండి 2019 వరకు ఆనాడు వాడుకున్న కరెంటుకు అందరూ బిల్లులు చెల్లించేశారు. కానీ విద్యుత్ పంపిణీ సంస్థలు ఇప్పుడు లెక్క చూసుకుని వారికి వచ్చిన ఆదాయం కంటే ఖర్చు ఎక్కువైందని తేల్చారు. దాన్ని ట్రూ అప్ ఛార్జీల పేరిట వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం రూ.3699 కోట్ల భారం వేసింది.

ఏదయినా వస్తువుకు, సర్వీసుకు డబ్బు చెల్లించి వినియోగించుకున్న తర్వాత కొద్ది సంవత్సరాలకు మళ్ళీ తేడా వచ్చిందని అధికంగా వసూలు చేసిన ఉదాహరణలు ప్రపంచంలో ఎక్కడా ఉండవు. కానీ విద్యుత్‌లో మాత్రం మన ప్రభుత్వాలు ట్రూ అప్, సర్దుబాటు చార్జీల పేరుతో అదనంగా ప్రజల నుండి గుంజుతున్నాయి. యూనిట్‌కు రూ.1.23 పైసల అదనపు భారం ఎనిమిది నెలలపాటు మార్చి నెల వరకు ప్రతి నెల చెల్లించాల్సిందే. రూ.1.45 పైసలు స్లాబ్ మొదలుకుని పది రూపాయలు వరకు చెల్లించే అందరూ రూ.1.23 పైసలు అదనంగా చెల్లించాలి. దీనివలన 50 యూనిట్ల లోపు వినియోగించే పేదలపై దాదాపు వంద శాతం భారం పడుతుంది. తక్కువ కరెంటు వాడే వారికి ఎక్కువ భారం పడుతుంది. వ్యాపార సంస్థలు, పరిశ్రమలు చెల్లించే అదనపు విద్యుత్ ఛార్జీలను వినియోగదారుల నుండి పరోక్షంగా ఆ సంస్థలు వసూలు చేస్తాయి. మున్సిపాలిటీలు, పంచాయతీలు కరెంటు బిల్లులను మళ్ళీ జనం పైనే రుద్దుతాయి. ఇటీవల వచ్చిన విధానాల వలన మంచి నీరు, డ్రైనేజీ ఛార్జీలు నిర్వహణకు అయ్యే ఖర్చును లెక్కించి ప్రతి సంవత్సరం ప్రజల దగ్గర నుండి వసూలు చేస్తున్నారు. ట్రూ అప్ చార్జీల భారం వలన మున్సిపాలిటీలలో మంచినీరు, డ్రైనేజి చార్జీలు పెరుగుతాయి. రాష్ట్రంలో సుమారు ఒక కోటి 50 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రతి ఒక్క కుటుంబంమీద 8 నెలల్లో సగటున 2,500 రూపాయల వరకు భారం పడుతుంది. ఇదే కాకుండా 2019-20 సంవత్సరం జమా, ఖర్చులను లెక్క చూసి మళ్ళీ ఈ సర్దుబాటు చార్జీలు రూ.2542 కోట్లు చెల్లించాలని నియంత్రణ మండలి ముందు విచారణ జరుగుతోంది. ఏప్రిల్ నుండి ఆ భారం జనం నెత్తిన పడుతుంది. త్వరలో ప్రతి 3 నెలలకు ఈ సర్దుబాటు చార్జీల భారం పడుతుంది. ఈ భారాలు శాశ్వతం.

గతంలో విద్యుత్తును లాభనష్టాలు లేకుండా ప్రభుత్వాలు ప్రజలకు ఒక సదుపాయంగా కనీస చార్జీలతో అందించేవి. కానీ 20 సంవత్సరాల నుండి విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్తును ఒక వ్యాపారం లాగా, లాభనష్టాలు లెక్కించి ప్రజల నుండి వసూలు చేసే కొత్త పద్ధతులు వచ్చాయి. నేడు కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ఈ సంస్కరణలను దూకుడుగా అమలు చేస్తోంది. కేంద్ర విద్యుత్ చట్టానికి సవరణలు చేశారు. సంస్కరణల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం షరతులతో కూడిన అప్పులు తీసుకుని ప్రమాదకర విధానాలను వేగంగా అమలు చేస్తున్నది. కరెంటు చార్జీలు నిర్ణయించే బాధ్యత నుండి తప్పుకుని విద్యుత్ నియంత్రణ మండలి (రెగ్యులేటరీ కమిషన్) ఏర్పాటు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకున్నది. స్వతంత్ర సంస్థ పేరుతో కమిషన్ ద్వారా ప్రభుత్వ విధానాలు అమలు జరిపిస్తున్నారు. ప్రతి సంవత్సరం విద్యుత్ పంపిణీ సంస్థలు రెగ్యులేటరీ కమిషన్ ముందు ఆదాయం, వ్యయం, చార్జీల ప్రతిపాదనలు పెడతాయి. వాస్తవ అంచనా కంటే అధిక ఖర్చులే చూపుతారు. అయినా ఖర్చు ఎందుకు పెరుగుతోంది? విద్యుత్తు ఉత్పత్తి చేసేందుకు ఉపయోగించే బొగ్గు, గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచేస్తోంది. బొగ్గు గనులను బడా కంపెనీలకు కట్టబెట్టారు. బొగ్గు దిగుమతి చేసుకుంటున్నారు. అవినీతి కుంభకోణాలు మామూలే. విద్యుత్ ఉత్పత్తి ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టారు. 47 శాతం విద్యుత్ ఉత్పత్తి ప్రైవేటు విద్యుత్ కంపెనీల చేతిలో ఉంది. ఈ కంపెనీలన్నీ కార్పొరేట్లు, పాలక వర్గ పార్టీల నేతల చేతుల్లోనే ఉన్నాయి. ఆ కంపెనీలతో ప్రభుత్వాలు తప్పుడు ఒప్పందాలు చేసుకున్నాయి. అధిక రేట్లకు విద్యుత్ కొంటున్నారు. ఆ భారాన్ని ప్రజలపై రుద్దుతున్నారు. ఇటీవల కాలంలో విద్యుత్ మిగులు ఉందని ప్రభుత్వ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేస్తున్నారు. ప్రైవేటు విద్యుత్ కంపెనీల నుండి అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు చేస్తున్నారు. సోలార్, పవన విద్యుత్తును యూనిట్ 12 రూపాయలకు కూడా కొనుగోలు చేసేందుకు గతంలో ఒప్పందాలు చేసుకున్నారు. సాంకేతిక పరిజ్ఞానంలో వచ్చిన మార్పుల వలన ఆ విద్యుత్ యూనిట్ 3 రూపాయలకు పడిపోయింది. అయినా అధిక రేట్లు పెట్టి కొనుగోలు జరుగుతూనే ఉంది.

ఒప్పందాల కాలపరిమితి పూర్తయినా బడా కంపెనీల నుండి విద్యుత్ కొనుగోలు చేస్తూనే ఉన్నారు. బడా కంపెనీలు విపరీతమైన లాభాలను ఆర్జిస్తున్నాయి. నేతలు, ఉన్నత అధికారులు కోట్లు సంపాదిస్తున్నారు. ఈ కార్పొరేట్ల లాభాలు, ప్రభుత్వాల అవినీతి, అక్రమాలకు ప్రజలను బలి చేస్తున్నారు. వీటి ఫలితంగానే ఖర్చు పెంచి సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై వేస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్కరణలు, చట్ట సవరణల వల్ల మరింత ప్రమాదం పొంచి ఉంది. ఇక మీదట స్లాబులు అన్నీ రద్దు చేస్తే ఒకటే స్లాబు ఉంటుంది. పేదలు, మధ్యతరగతి కూడా ధనికులతో సమానంగా చార్జీలు చెల్లించాలి. ప్రస్తుత అంచనాల ప్రకారం యూనిట్ 7 రూపాయల వరకు ఉండొచ్చు. ప్రతి సంవత్సరం ఖర్చులు పెరిగిన కొద్దీ ఈ ధర పెరుగుతూనే ఉంటుంది. రైతుల ఉచిత విద్యుత్‌కు ఎసరు పెడుతున్నారు. ఎస్సీ, ఎస్టీ లకు సబ్సిడీలు పోతాయి. స్మార్ట్, ప్రీ పెయిడ్ మీటర్లు వస్తున్నాయి. సెల్‌ఫోన్ మాదిరిగానే ముందుగా డేటా కొనుగోలు చేసినట్టు ముందుగానే కరెంట్ కొనుగోలు చేయాలి. ఆ డబ్బు అయిపోగానే కరెంటు ఆగిపోతుంది. ఉద్యోగుల భద్రతకు ముప్పు ఏర్పడుతుంది. కేంద్రం రాష్ట్రాలపై పెత్తనం చేస్తుంది. విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టాలని ఆదేశాలు ఇచ్చారు. మోడీ మానిటైజేషన్ పాలసీలో భాగంగా ట్రాన్స్‌మిషన్ లైన్లు కూడా ప్రైవేటు కంపెనీలకు లీజుకు ఇస్తారు. కేంద్రం షరతులను వ్యతిరేకించి ప్రజల ప్రయోజనాలను కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం అప్పుల కోసం కేంద్రానికి లొంగిపోయింది. ఇతర రాష్ట్రాల కంటే వేగంగా సంస్కరణలను అమలు చేస్తూ రైతుల పంపుసెట్లకు మీటర్లు బిగిస్తోంది. గత ప్రభుత్వం ప్రైవేట్ విద్యుత్ సంస్థలతో ఒప్పందాలు (పిపిఎ) చేసుకుని తప్పులు చేసిందని, వాటిని పున:సమీక్షిస్తామని వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం హడావిడి చేసింది. బిజెపి, తెలుగుదేశం పార్టీలు, కొన్ని మీడియా వర్గాలు, పారిశ్రామిక వర్గాలు గగ్గోలు పెట్టాయి. ఈ సమస్య కోర్టు వరకు వెళ్ళింది. ఆ తర్వాత ప్రభుత్వం కూడా మెత్తబడింది. ఈ ప్రభుత్వం కూడా సోలార్ విద్యుత్ పేరుతో ప్రైవేటు కంపెనీలతో అధిక రేట్లకు దీర్ఘకాల ఒప్పందాలు చేసుకుంది. విద్యుత్ పంపిణీ సంస్థల ప్రైవేటీకరణకు రంగం సిద్ధమవుతోంది. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వానికి సంస్థలతో తేడా తప్ప విధానాల్లో తేడా లేదని అర్థమవుతోంది.

విద్యుత్ పంపిణీ సంస్థలు 20 వేల కోట్ల రూపాయల పైగా అప్పుల్లో ఉన్నాయని, అప్పులు తగ్గించడం కోసమే ట్రూ అప్ చార్జీల భారం వేశామని ప్రభుత్వం చెబుతోంది. బొగ్గు రేటు పెరిగిందని, బొగ్గు దిగుమతి చేసుకున్నామని, సామర్థ్యం పెంపుకు డబ్బు అవసరమని...పలు సాకులు చెప్తూ విద్యుత్ సంస్థలు భారాలను సమర్థించుకుంటున్నాయి. రుణభారం తగ్గించి పంపిణీ సంస్థలను ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే కుట్ర ఇందులో ఇమిడి ఉంది. ప్రభుత్వం చేతిలో ఉంటేనే ఇన్ని భారాలు, ప్రమాదాలు తప్పడంలేదు. ఇక ప్రైవేటు చేతి లోకి వెళ్తే మొత్తం దొంగల దోపిడీ తప్ప ఇంకోటి ఏమీ ఉండదు. ట్రూ అప్ చార్జీల భారం అంతా గత ప్రభుత్వం యొక్క పాపం అని ఈ ప్రభుత్వం చేతులు దులుపుకుంటోంది. గత ప్రభుత్వం చేసిన బకాయిలను చెల్లిస్తామని గొప్పగా చెప్పుకుంటున్న వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఈ బకాయిలను మాత్రం ఎందుకు భరించడం లేదు? ప్రజల మీద ఎందుకు రుద్దుతోంది? వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ పెద్దలు, అధికారులు తమ పాలనలో ప్రయివేటు సంస్థల దోపిడీ అరికట్టామని, పంపిణీ నష్టాలు తగ్గించామని గొప్పలు చెబుతూ...మళ్లీ తమ పాలనలోనే 2019-20, 2020-21 సంవత్సరాలకు లోటు వచ్చిందనే సాకుతో ట్రూ అప్ చార్జీల పోటుకు రంగం సిద్ధం చేయడం శోచనీయం. ఈ ప్రభుత్వం కూడా గత రెండు సంవత్సరాల కాలంలో కనపడకుండా కస్టమర్ చార్జీలు, స్లాబుల మార్పిడి ఇతర రూపాలలో విద్యుత్ భారాలు మోపింది. ఇది తాజా భారం. కేంద్ర బిజెపి ప్రమాదకరమైన విధానాలు అమలు చేస్తోంది. అన్ని చట్టాలను మార్చేస్తోంది. అందుకే రైతుల పోరాటంలో వ్యవసాయ చట్టాలు, విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలనే డిమాండ్ ప్రధానంగా ఉంది. ఆ బిజెపి విధానాలను వ్యతిరేకించాల్సిన ప్రాంతీయ పార్టీలు, వైసిపి, టిడిపి కేంద్రం బాటలో పయనించడం విచారకరం.

# ఒకే నినాదం తెచ్చిన తంటా..!

తనను తాను మరిచి , తన వర్గం, తన కులం, తనస్థానం, తమ ప్రయోజనం మరిచి, తమ వర్గ స్పృహ కోల్పోయి ఉద్యమాలు చేస్తే ఇంతే. ఇట్లనే జరుగుతుంది. జాతీయోద్యమ కాలంలో ఎవరెన్ని మాటలన్నా బెదిరిపోక స్వీయ స్పృహతో నిలదీస్తూ కలిసి సాగడం వల్లనే డాక్టర్ భీంరావు అంబేద్కర్ ఉద్యమ కాలంలోనే స్వాతంత్రం రాక ముందే 1932 లోనే ఎస్సీ రిజర్వేషన్లు సాధించారు. అది మరిచిన శూద్రులు బీసీలై ఇప్పటికీ తమ ప్రాతినిధ్య రిజర్వేషన్ హక్కు సాధించ లేక పోతున్నారు. దీని అర్థం ఏమిటి? సకాలంలో పోరాటం చేయక పోతే ఫలితాలు రావు. ఈ మాట జయశంకర్ గారికి ఎంత చెప్పినా తలకెక్కించుకోలేదు. బీసీలు తమ స్వీయ వర్గ స్పృహ కోల్పోవడం వల్ల జాతీయ ఉద్యమంలోను, , తెలంగాణ ఉద్యమంలోను ఫలాలు పొందలేక పోయారు. మహిళలు, బీసీలు తమను తాము మరిచిన వర్గాలుగా ఉద్యమాలలో పాల్గొన్నారు.

### ఏకైక నినాదం తెచ్చిన తంటా

1996 నుండి బహుళ భావజాల సమ్మేళనంగా , అనేక వర్గాలు స్వీయ వర్గ చైతన్యంతో తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటూ వచ్చాయి. ఎపుడైతే అవన్ని కాదు తొలుత తెలంగాణ సాధన అంటూ ఏకైక నినాదంగా ముందుకు తెచ్చారో అపుడే కొంప మునిగింది. మరీ ముఖ్యంగా 2004 నుండి అనేక సామాజిక వర్గాలు, వాదాలు, కులాలు, సాహిత్య , సాంస్కృతిత, భాషా వికాసాలు, తాత్కాలిక గా పక్కన పెట్టిన అస్తిత్వ వాదాలు, స్త్రీ వాదం, బహుజన వాదం, సామాజిక తెలంగాణ వాదం మొదలైన పలు వాదాలను పక్కన పెట్టి తెలంగాణ సాధనే ఏకైక లక్ష్యంగా ముందుకు నడిచారు నడిపించారు. బీసీలు , సబ్బండ వర్ణాలు, విద్యార్థులు, విద్యావంతులు, ఉద్యోగాభిలాషులు ఉమ్మడి ప్రయోజనాలకోసం కదిలారు. తమ వర్గ,కుల ప్రయోజనాల కోసం చేయాల్సిన అంతర్గత పోరాటం, ఐక్యత ఘర్షణ వదిలేశారు. జాతీయోద్యమంలో అంబేద్కర్ ఇలా తనను తాను మరిచి పోలేదు.

### తెలంగాణ ఏర్పడ్డాకైనా ప్రారంభించని అంతర్గత పోరాటం

అల్లం నారాయణ, బి ఎస్ రాములు, మల్లేపల్లి లక్ష్మయ్య , ఘంటా చక్ర పాణి లాంటి వాళ్లు బంగారు తెలంగాణ అభివృద్ధి ప్రణాళికల వొరవడిలో పడి పోయి అభివృద్ధి కోణాలను ఆహ్వానిస్తూ ముందుకు కదలడం జరిగింది. అదే క్రమంలో ప్రభుత్వంలో పలువురు తమవైన బాధ్యతలను స్వీకరించి తెలంగాణ పునర్నిర్మాణంలో కృషి చేశారు. మరి కొందరు అలాంటి బాధ్యతలకోసం నిరీక్షిస్తూ వచ్చారు. మిగతావారు పెద్దవాల్లు ఏం చెప్తారో అని నాయకత్వం కోసం ఎదిరి చూశారు.

కెసిఆర్ మాటల మర్మం తెలుకోలేక పోయిన సామాజిక వర్గాలు

తెలంగాణ ఆవిర్భావం తర్వాత , అవకాశవాదాలను, ప్రోత్సహించుకుంటూ, ఉద్యమ కారులను వెనక్కి నెడుతూ కేసీఆర్ పోలరైజేషన్ పేరు పెట్టి ఇక నుండి టిఆర్ ఎస్ ఉద్యమ పార్టీ నుండి పూర్తి స్థాయి రాజకీయ పార్టీగా మారుతున్నది అని ప్రకటించారు. అలా అంటే ఏందో అనుకున్నారు. పైకి చెప్పింది వేరు. ఆ మాట చెప్పి కెసి ఆర్ నిజానికి టిఆర్ ఎస్ ను

తన కుటుంబ పార్టీగా మార్చారు. అపుడైనా మేల్కొని 1996 లో వదిలేసిన తమ తమ రంగాల, కార్య క్షేత్రాలు పనిని వెంటనే ప్రారంభించ వలసి ఉండింది. అదీ జరగలేదు. కెసిఆర్ తమదిక రాజకీయమే అని చెప్పినా ప్రజలకు భ్రమలు పోలేదు. బీసీలకూ మేధావులకూ , మహిళలకు భ్రమలు పోయి మన పని మనం చేసుకోవాలి అనే ధ్యాసకు రావడానికి సమయం తీసుకుంది. ఈ లోపు ఏడేళ్లు గడిచి పోయాయి. వారి వేర్లు ముదిరి పోయాయి. వారి వెంట్రుకలు గడ్డపారలయ్యాయి. తెలంగాణ రాష్ట్రం





ఏర్పడేదాక ఒకే నినాదం అంటూ అన్ని వాదాలు, అన్ని అస్తిత్వ ఉద్యమాలు పెన్నుకు మూత పెట్టి కదిలారు. అలా చేయడం ఎంత పొరపాటో ఇపుడు గ్రహిస్తున్నారు. అపుడు తెలంగాణ వచ్చింది. తెలంగాణ యుద్ధం ముగిసింది. అనుకున్నారు. విద్యావంతులు, మేధావులు, ప్రతి పక్షాలు, భావ జాల ప్రతినిధులు , విభిన్న రంగాల నాయకులు కూడా ఆ భ్రమల్లో పడి పోవడం కెసిఆర్ కపట నీతికి నిదర్శనం.

### యుద్ధం మొదలైంది

ఇలా విజయం తర్వాత పోరాటం , తమ తమ వాటా స్థానాల కోసం ఉద్యమాలు , అంతర్గత యుద్ధాలు చాలా ఆలస్యమై పోయాయి. అంతర్గత యుద్ధం విద్యార్థులనుండి , బీసీ ఎస్సీల నుండి మహిళలనుండి, నిరుద్యోగుల నుండి ప్రారంభం కావలసి ఉండింది. కాగా రాజకీయ రంగంలో ఈటల రాజేందర్ తిరుగు బాటుతో అంతర్యుద్ధం బద్దలైంది. దాంతో కరోనా ఒక రకమైన అత్యవసర స్థితినుండి అనేక శక్తులు ఒక్కసారిగా కదలబారాయి. విజయం తర్వాత చేయాల్సిన అంతర్గత పోరాటం, ఆయా సామాజిక వర్గాల వాటాల పంపిణీ గురించి చర్చ కళ్లెదుట నిలిచింది. ఇపుడు పరిస్థితి పరి పక్వమైంది.. సామాజిక వర్గాల యుద్ధం మొదలైంది. పోలీసుల నియామకాలు పెరిగాయి. ఇంకా పెద్ద పోలీసు బాసులను సమకూర్చుకుంటున్నది. ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. జర్నలిస్టుల పై కత్తి కట్టింది. పులులను రప్పించడానికి మేకలను కట్టేస్తున్నారు. అలా ప్రస్తుతం రాజ్యానికి వ్యక్తులకు మధ్య యుద్ధం మొదలైంది . సమస్త అధికారాలు లాక్కొని ఒంటరిని చేసి అపనిందలు వేసి, రాజ్యం చేస్తున్న యుద్ధం మొదలైంది. భావ ప్రకటన పై రాజ్యం చేస్తున్న. యుద్ధం మొదలైంది. ప్రశ్నలపై యుద్ధం మొదలైంది. అధికారానికి ప్రజలకు మధ్య యుద్ధం మొదలైంది. రాజ్యం తన సర్వ శక్తులను ఒడ్డి , సమస్త దళాలను మోహరించి చేస్తున్న. ద్ధం . ప్రజలు ఇచ్చిన అధికారం ఇప్పుడు ప్రజల మీదనే యుద్ధం చేస్తున్నది. ప్రజలను నిరాయుధులను చేసి ప్రజల మీద తాయిలాలతో యుద్ధం చేస్తున్నది. కాళేశ్వరం , మిషన్ భగీరథ నీళ్లతో ,రియల్ ఎస్టేట్ సొమ్ముతో మీడియా మొఘల్స్ గా వారే ఎదిగి , వాట్సప్ , వగైరా సోషల్ మీడియా వారియర్స్ తో అసత్యాలే సత్యాలుగా ఊదర గొడుతూ పబ్లిక్ వాయిస్ కు అవకాశం లేకుండా చేస్తున్నారు.

### మళ్లీ ఎవరి అస్త్రాలు వారు తీస్తున్నారు.

ఇన్నాళ్లకు మళ్లీ ఎవరి ఉద్యమం వారు చేయడానికి నడుం బిగించారు. ఎవరి అస్త్రాలు వారు తీస్తున్నారు. ఎవరి అస్తిత్వం కోసం వారు లేచి నిలబడుతున్నారు. ఇది అంబేద్కర్ , పూలే , బుద్ధుని తరహా జ్ఞాన యుద్ధం. బీసీ వాదం, దళిత అస్తిత్వ వాదం, మహిళా సాధికారత వాదం. గల్ఫ్ కార్మికులు ఓటు బ్యాంకుగా మారి తామే స్వయంగా ఎన్నికలలో పోటీ చేయడం , ఆ నాటి మైనారిటీ అస్తిత్వ వాదంతో కదులుతున్నారు. వీరంతా రాజకీయ అధికారంలో ప్రాతినిధ్యం అనే జెండా ఎజెండా చేబూని కలిసి కట్టుగా ఫెడరిలిజం పద్దతిలో సాగాలి. ఆర్టీసీ ఐక్యత, సింగరేణి సైరన్ , ఉపాధ్యాయుల విద్యా విధాన చర్చలు , విద్యావంతుల విశ్లేషణలు, సమాచార హక్కు ఉద్యమ కారులు, జర్నలిస్టులు, అడ్వకేట్లు , నిరుద్యోగులు, విద్యర్థులు మహిళలు, కముందుకు కదలాలి. దేశంలోని జాతి సంపద అమ్మేస్తున్నారు. ఆ పార్టీలకు మతం పేరు చెప్పి మాయ చేసి అడిగినా ఓటు వేయకుండా చైతన్యం కలిగించాలి. పార్టీల స్వాభావం మార్చాల్సింది ప్రజలే. . అలా మారితే తప్ప ఓట్లు రావని అర్థం కావాలి. కులం, వర్గం, సామాజిక తెలంగాణ, ప్రజా స్వామ్య తెలంగాణ, మహిళా సాధికారికత, బీసీ సాధికారికత , వివక్ష, అసమానతలు, నిరుద్యోగం వంటి అనేక సమస్యలన్నప్పటికీ భౌగోళిక తెలంగాణ ముందు సాధించాలని చెప్పి కె. జయశంకర్ అందరి కొంప ముంచారు. అంబేద్కర్ ఇలా చేయలేదు. తన సమస్య వదల లేదు. భౌగోళిక తెలంగాణ వచ్చింది కనుక ఇప్పడైనా ఉద్యమాలు తిరిగి ఊపిరి పోసుకొని కదలాలి. ఉద్యమాలకు ప్రాణ ప్రతిష్ట చేయాలి. నాయకత్వం ముందుకు రావాలి. కరోనా చైతన్యాన్ని కబళించింది . కులంలో, మతంలో , టీవీలో, టీవీ సీరియళ్లలో, సెల్ ఫోన్ లో కూరుకు పోయిన వారిని లంగరు వేసి పైకి తీయాలి. గెలిచినపార్టీలను, ప్రభుత్వాలను ఓడించాలి. గెలిపించిన చేత్తోనే అధికారంలో ఉన్న ప్రభుత్వాలను ఓడించడం మన చేతిలో పని. ఓటే మన ఆయుధం. కొత్త సామాజిక ఆర్థిక, సాంస్కృతిక పరిణామాల్లో గల్ఫ్ కార్మికుల ఓటు బ్యాంకు, మహిళా ఓటు బ్యాంకు, బీసీ ఓటు బ్యాంకు, వంటి కొత్త ఓటు బ్యాంకులు బలీయం కావాలి. ఓటు బ్యాంకులు స్వయంగా తామే పోటీ చేయాలి. ఇలా దేశ వ్యాప్తంగా ప్రధాన స్రవంతి కదలుతున్నది. మూడో దశ ఉద్యమం సమస్త అస్తిత్వ వాదుల సాధికాకత, రాజ్యాధికార వాదం పెనవేసుకొని సాగవలసి వున్నది. మార్పును ఆహ్వానించే వారే విజేతలు. ఏకైక నినాదాల ఊబిలో కూరుకు పోకుండా బహుళ వర్గ ప్రయోజన నినాదాలతో కలిసి ముందుకు సాగ వలసి. వుంటుంది.

**బిఎస్.రాములు,**
**సామాజిక తత్వ వేత్త**
**8331966987**

# చైత్ర అత్యాచార నిందితుడిని బహిరంగంగా ఉరి తీయాలి

కారంపూడి, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో ఆరేళ్ళ చిన్నారి చైత్ర భాయ్ జరిగిన అత్యాచార ఘటన పై మంగళవారం కారంపూడి లోని ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు కవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బనావత్ రాజేష్ నాయక్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి చైత్రభాయ్ చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా రాజేష్ నాయక్ మాట్లాడుతూ ఆరేళ్ళ చిన్నారి చైత్ర బాయ్ పై అత్యాచారం చేసిన నిందితుడిని వెంటనే పట్టుకొని బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు చైత్ర కుటుంబాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు మహిళలు, చిన్నారులపై అత్యాచారం చేస్తున్న దోషులను బహిరంగంగా శిక్షించినట్లయితే ఇటువంటి సంఘటనలు చేయటానికి ప్రతిఒక్కరు భయపడతారని అన్నారు. ఇప్పటికైనా ఆంధ్ర



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు ఉదాసీనతో చూసీచూడనట్లు వ్యవహరించకుండా కఠినంగా దోషులను శిక్షించాలని అన్నారు మనం జానీ మాట్లాడుతూ మహిళలపై అత్యాచారం చేస్తున్న వారిపై ప్రత్యేక చట్టం తీసుకొచ్చి దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు నిఘా ఏర్పాటు చేసి కఠినమైన చట్టాలను తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుట్లపల్లి వెంకటప్పయ్య, సముద్రాల సాయి, షేక్ నాగూర్, బాణావత్ శ్రీను నాయక్, సూరె నాగేశ్వరరావు, సిందిరి మణి, రమావత్ కుమార్ నాయక్, కొర్రపాటి సుధ, కాస లక్ష్మయ్య, కొంగల కొండలు, పల్లా వెంకటేశ్వర్లు, వీరపల్లి బ్రహ్మం అజయ్, అశోక్, శ్రీకాంత్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు....

## స్టెల్లా మాడ్యులర్ స్విచాను లాంచ్ చేసిన ఓరియంట్ ఎలక్ట్రిక్




విజయవాడ, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: ఓరియంట్ ఎలక్ట్రిక్ లిమిటెడ్ స్టెల్లా మాడ్యులర్ స్విచాను లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది . భద్రత , మన్నిక , పనితీరు మరియు స్టైల్ గా ఉండేట్లుగా ఈ స్విచాను రూపొందించారు . ఈ స్టెల్లా రేంజ్ లో స్వి లు , సాకెట్స్ , ప్లేట్స్ , హాస్పిటాలిటీ రేంజ్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ యాక్సెసరీస్ కూడా ఉన్నాయి . అంతేకాకుండా అద్భుతమైన డిజైన్ మరియు స్టైల్ లో అందర్నీ ఆకట్టుకునే విధంగా ఉంటాయి. ఈ సందర్భంగా ఓరియంట్ ఎలక్ట్రిక్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ పునీత్ ధావన్ మాట్లాడుతూ మామూలు స్విచ్ ల తో పోలిస్తే మాడ్యులర్ స్విచ్ వినియోగం గత కొన్నేళ్లుగా బాగా పెరిగింది . అన్నింటికి మించి భారతీయ వినియోగదారులకు మాడ్యులర్ స్విచ్ లు అందించే ప్రయోజనాల గురించి అవగాహన ఉంది . ఈ స్విచ్ లలో మెరుగైన భద్రత , ఇన్‌స్టాల్ సౌలభ్యం లాంటి అత్యుత్తమ ప్రయోజనాలున్నాయని చెప్పారు వాటితోపాటు సమర్థత , అనుకూలీకరణ మరియు మెరుగైన సౌందర్యం లాంటి అద్భుతమైన ఫీచర్స్ ఉన్నాయి . దీనివల్ల వినియోగదారులు మంచి మంచి కంపెనీలు అందించే బ్రాండెడ్ ఉత్పత్తుల కోసం చూస్తున్నామన్నారు . వినియోగదారుల అవసరాలు , వారి ఆలోచనలకు అనుగుణంగా మేం ఈ స్టెల్లా మాడ్యులర్ స్విచ్ను రూపొందించి అందించడం మాకు చాలా సంతోషంగా ఉందన్నారు.

## 5 కొత్త రాష్ట్రాలలో హార్పిక్ వరల్డ్ టాయ్ లెట్ కాలేజ్ ని ఏర్పాటు

విజయవాడ, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: భారతదేశం : ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన వినియోగదారు ఆరోగ్యం మరియు పరిశుభ్రత కంపెనీ , రెకీట్ , తమ భాగస్వామి జాగ్రత్ ఎహల్ తో కలిసి భారతదేశపు రాష్ట్రాలలో 5 కాలేజీలు ఏర్పాటు చేయడం ద్వారా హార్పిక్ వరల్డ్ టాయ్ లెట్ కాలేజ్ ఉనికిని విస్తరింప చేయనుంది . ఇప్పటికే మహారాష్ట్ర , ఔరంగాబాద్ లో ఇటువంటి కేంద్రం ఉంది . ఈ విస్తరణ ద్వారా , కాలేజ్ గౌరవప్రదమైన మరియు ఆరోగ్యకరమైన జీవితాల్ని కొనసాగించడానికి 1 సంవత్సరంలో 7,000 మంది పారిశుద్ధ్య కార్మికులకు సాధికారత కలిగించే భాగ్యాన్ని కాలేజ్ కలిగి ఉంది . కాలేజీలో వారు అందుకునే శిక్షణ సరైన విజ్ఞానం మరియు నైపుణ్యాల్ని అందచేస్తాయి , మెషీన్లు ఉపయోగించడం పై , నివారణ వ్యూహాలు , ప్రతిష్టాకరమైన , గుర్తించబడిన అంతర్జాతీయ , జాతీయ మరియు స్థానిక సంస్థలలో ఉద్యోగాల్ని సంపాదించడంలో వారికి గల హక్కులు మరియు అర్హతల్ని అర్థం చేసుకోవడం పై వారికి ఆచరణీయమైన శిక్షణ ను ఇస్తాయి . ఇందులో భాగంగా , కాలేజ్ అందరికీ చైతన్యం కలిగించడానికి 50 స్వయం సహాయ సమూహాలకు కాలేజ్ మద్దతు కేటాయిస్తుంది .గౌరవ్ జైన్ , సీనియర్ వీపీ , రెజిట్ , దక్షిణాసియా ఇలా అన్నారు .మన దేశంలో పారిశుద్ధ్యం కార్మికుల స్థితి ఆందోళన కలిగిస్తోంది మరియు వారు గౌరవప్రదమైన జీవితాల్ని కొనసాగించడానికి వారిని సమర్థవంతంగా చేసి , సాధికారత కలిగించాల్సిన తీవ్రమైన అవసరాన్ని మేము గుర్తించాము . హార్పిక్ వరల్డ్ టాయ్ లెట్ కాలేజ్ లో మేము పారిశుద్ధ్య కార్మికులకు సరైన నైపుణ్యాల్ని అందచేస్తున్నాము , ఇవి వారు ఉపాధి పొంది మరియు గౌరవప్రదమైన జీవితాలు కొనసాగించడంలో సహాయపడతాయి అన్నారు .

## గణపతి హెూమం ప్రత్యేక పూజల్లో గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి



పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: గణేష్ నవరాత్రుల పండుగ సందర్భంగా గణపతి హెూ మం ప్రత్యేక పూజల్లో గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారిపాల్గొన్నారు. గ్రామములో బ్రాహ్మణ బజారు నందు శ్రీ పవన గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన గణేశ నవరాత్రుల లోభాగంగా ఈ రోజు గణపతి హెూమము లో పాల్గొని గణ నాదుడికి ప్రత్యేక పూజలు చేసిన పెనుగంచిప్రోలు మేజర్ గ్రామ పం చాయితీ సర్పంచ్ శ్రీమతి వేల్పుల పద్మకుమారి కా కాని పద్మ ఎన్ ఎల్ వో. ఈటూరి వెంకట్ , యర్రంశెట్టి నాగబాబు కమిటీ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు

## రహదారి భద్రత కి ప్రాధాన్యత: ప్రకాశం జిల్లా రహదారి భద్రతా కమిటీ చైర్మన్ పార్లమెంటు సభ్యులు మాగుంట



గుంటూరు, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: దేశవ్యాప్తంగా మొట్టమొదటి సరిగా ప్రతిఒక్క జిల్లాలో "పార్లమెంట్ సభ్యుడు చైర్మన్ గా ప్రకాశం జిల్లా రహదారి భద్రతా కమిటీ నియమి0చాలి అని మినిస్టీరి ఆఫ్ రోడ్డు ట్రన్స్పోర్ట్ మరియూ హైవే వారి సూచన మేరకే రాష్ట్ర ప్రభుత్వం జి. ఓ జారీ చేశారు, ఆ జి. ఓ ప్రకారమే ప్రకాశం జిల్లాలో పార్లమెంట్ సభ్యులు చైర్మన్ గా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కి వైస్ ఛైర్మన్ గా జిల్లా కలెక్టర్ మరియూ సభ్యులు గా జిల్లాలో ఉన్న మంత్రి మరియూ శాసనసభ సభ్యులు జిల్లా అధికారులు పాల్గొన్నారు కన్వీనర్ గా డిప్యూటీ ట్రన్స్పోర్ట్ కమీషనర్ వ్యవహరించారు. ముందుగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి చైర్మన్ ప్రకాశం జిల్లా రహదారి భద్రతా కమిటీ గా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేసారు. గతంలో కలెక్టర్ చైర్మన్ గా జిల్లా రహదారి భద్రతా కమిటీ పనిచేసేది. నూతన చైర్మన్ గా పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి తమ రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ రోడ్డు సేఫ్టీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహణ లో అనుభవం ఉన్నది అని,మా యన్. జి. ఓ సంస్థ 2014 నుండి రోడ్డు భద్రతా కార్యక్రమాలు స్వచ్చంద ముగా నిర్వహించిన మీదట రాష్ట్ర ప్రభుత్వం నుండి రవాణా శాఖ మంత్రి పేర్ని నాని తో ప్రశంసా పత్రం అందుకున్నాము అని, మా రోడ్డు సేఫ్టీ యన్. జి ఓ సంస్థ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బొద్దులూరి ఆంజనేయులు కి ప్రకాశం జిల్లా రహదారి భద్రతా కమిటీ లో సభ్యులు గా అవకాశం ఇవ్వాలని రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ కోరారు అనంతరం బొద్దులూరి ఆంజనేయులు సారధ్యంలో రోడ్డు భద్రత పై ముఖ్యమంత్రి సందేశం తో కూడిన కరపత్రాన్ని పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రకాశం జిల్లా రహదారి భద్రతా కమిటీ పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో ఈ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్నిచర్యలు తీసుకుంటాము అని ముఖ్యంగా యన్. జి. ఓ సంస్థలను భాగస్వామ్యం చేసి ప్రజల్లో అవగాహన కలిపిస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ సభ్యులు కోటేశ్వరరావు బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాలు వైసిపి కేంద్రాలుగా మారాయి: జీవీ.ఆంజనేయులు



నరసరావుపేట, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలు వైసిపి కేంద్రాలుగా మారాయి నరసరావుపేట తెలుగుదేశం పార్లమెంటు అధ్యక్షులు జీవి ఆంజనేయులు ఘాటుగా విమర్శించారు. బుధవారం తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కార్యాలయంలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడు ప్రభుత్వం కళ్ళు తెరిపించేందుకే రాష్ట్ర వ్యాప్తంగా రైతు గర్జనలకి పిలుపునిచ్చామని అన్నారు.రైతులకు కేటాయించిన ఐదు వేల కోట్లు ఎక్కడికెళ్లయని అన్నారు.రైతు ఆత్మహత్యలలో దేశంలోనే రెండవ స్థానంలో ఆంధ్రప్రదేశ్ లో ఉండటం సిగ్గుచేటని అన్నారు.ఇప్పటికీ నాలుగు వేల కోట్లు రైతులకు ధాన్యం బకాయిలు ఉన్నాయని,నీళ్లను ఎలా కొలుస్తారో కూడా తెలియని వ్యక్తి ఈ రాష్ట్రానికి ఇరిగేషన్ మినిస్టర్ అయ్యాడని అన్నారు.పెరిగిన రేట్లతో నష్టాలు భరించలేక రైతులు పట్నాలకి వెళ్లి కూలి పనులు చేసుకునే దుస్థితి ఏర్పడిందని అన్నారు.రాష్ట్రం మొత్తం నకిలీ విత్తనాలు,ఎరువులు మాఫియా ని వైసీపీ నేతలే నడుపుతున్నారు సొంత ఛానళ్లకు.. పత్రికలకు ప్రకటనల రూపంలో ప్రభుత్వ సొమ్ము దోచిపెడుతున్నారని అన్నారు.రాష్ట్రంలో రైతులు ఏరువాక చేసుకోలేని దుస్థితి, రానున్న రోజుల్లో రైతులే ఈ ప్రభుత్వం కి గోరి కడతారని అన్నారు.ఈ నెల 18 న నరసరావుపేట లో రైతు గర్జన సభ నిర్వహిస్తామని అన్నారు.గతంలో పోలీసులు నిజాయితీగా పనిచేసేవాళ్ళు ఇప్పుడు వైసీపీ నేతలు చెబితేనే చేస్తున్నారని అన్నారు. సూర్యపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అరవింద బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు గ్రామాలలో తమ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు ఈనెల 18న జరిగే రైతు గర్జన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోటి సుబ్బారావు, కొట్టా కిరణ్ కుమార్, చల్లా సుబ్బారావు, ఉదయశ్రీ ,గొట్టిపాటి జనార్దన్ రావు పాల్గొన్నారు

## విజయవాడలో ప్రారంభమైన క్విపో బిటుబి



విజయవాడ, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: కిరాణ వస్తువులు మరియు ఎఫ్ఎమ్ సీజీ రిటైల్ రంగంలో క్విపో బిటుబిని విజయవాడలో ప్రారంభించారు. ఈ సందర్భంగా క్విపో సీఈఓ మరియు ఫౌండర్ శ్రీ శివ మోరిశెట్టి మాట్లాడుతు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ మరియు సమీప జిల్లాల్లో విజయవంతంగా అడుగు పెట్టిన తర్వాత ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కార్యకలాపాలు ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉంది . మహమ్మారి వల్ల చాలా సవాళ్లు తలెత్తాయి . అలాగే లాక్ డౌన్ కారణంగా సామాన్ల కోసం సరఫరాదారులు వద్దకు వెళ్లేందుకు అవకాశాలు కూడా బాగా తగ్గిపోయాయి . ఇప్పుడు క్విపోతో రిటైలర్లు యాప్ ద్వారా విభిన్న విక్రేతల నుండి ఎంచుకోవడం , ఆర్డర్ చేయడం మరియు డబ్బులు చెల్లించడం అలాగే సామాగ్రి వారి ఇంటివద్దకు డెలివరీ చేయబడుతుంది . అంతేకాకుండా విజయవాడ – గుంటూరు ప్రాంతం , అనేక పప్పు ధాన్యాల మిల్లులకు కేంద్రంగా ఉంది దీనివల్ల మేము డైరెక్ట్ గా ప్రధాన సరఫరాదారులతో కలిసి పనిచేయడానికి మరియు మార్కెట్ ను బాగా అర్థం చేసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది . మా ప్లాట్‌ఫామ్ , వస్తువుల సేకరణ మరియు లావాదేవీలను సులభతరం చేయడం ద్వారా మార్కెట్ సామర్థ్యాన్ని మరింతగా పెంచుకోవాలని భావిస్తున్నామన్నారు.



## ఓటర్ల జాబితా సవరణ

ఏలూరు, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి విజయానంద్ ఆయన కార్యాలయం నుండి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఓటర్ల జాబితా సవరణ, తుది జాబితా ప్రచురణ, పోలింగ్ కేంద్రాల్లో మార్పులు–చేర్పులు, ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీ కార్తికేయ మిశ్రా, జాయింట్ కలెక్టర్(రైతు భరోసా, రెవిన్యూ) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జాయింట్ కలెక్టర్( ఆసరా) వి. పద్మావతి, డి ఆర్ వో వి. డేవిడ్ రాజు, ఆర్డిఓ పనబాక రచన, తదితరులు ఉన్నారు.

## పేరెంట్స్ కమిటీ ఎన్నిక పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో జరగాలి

బంటుమిల్లి సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని అన్ని పాఠశాలలో తల్లిదండ్రులు కమిటీ (పేరెంట్స్ కమిటీ) ఈనెల 16వ తేదీన ఉదయం 10 గంటలకు పేరెంట్స్ కమిటీ ఎన్నికల షెడ్యూల్ నోటిఫికేషన్ విడుదల కానుందని అన్ని పాఠశాలల అదే రోజు మధ్యాహ్నం రెండు గంటలకు ఓటర్ల జాబితా ప్రధానోపాధ్యాయులు పాఠశాల నోటీసు బోర్డులో ప్రదర్శిస్తారని దానిపై 20వ తేదీన అభ్యంతరాలు స్వీకరిస్తారని తుది ఓటర్ల జాబితా అదే రోజు నోటీస్ బోర్డ్ లో పెట్టి సాయంత్రం మూడు గంటలకు తుది ఓటర్ల జాబితా ప్రదర్శిస్తారని 22వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంటకు చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని అనంతరం రెండు గంటలకు చైర్మన్ వైస్ చైర్మన్ లను ప్రమాణ స్వీకారం చేస్తారని మూడు గంటలకు తల్లిదండ్రుల కమిటీ తొలి సమావేశం నిర్వహించాలని ని ఎం ఈ ఓ కే ఎస్ వి ప్రసాద్ తెలియజేశారు ఎన్నిక ప్రక్రియ మొత్తం పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయా ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు.

## నాటు సారాయి తయారీ కేంద్రాలు, అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్




ఏలూరు, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ దేవ్ శర్మ ఐపీఎస్ వారు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ శ్రీ సి జయ రామరాజు గారి యొక్క ఆదేశాలపై జిల్లా వ్యాప్తంగా నాటు సారాయి తయారీ కేంద్రాలపై మరియు అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఈరోజు అనగా 15.09.2021 వ తేది నాడు పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఏలూరు టుటౌన్ ఇన్స్పెక్టర్ బి.అది ప్రసాద్ గారు ఎస్ఐ లు కిషోర్ బాబు గారు నాగ బాబు గారు మరియు వారి యొక్క సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహించు చుండగా ఒక కారులో అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్దనుండి 155 క్వార్టర్ బాటిల్ లను 4 మెన్షన్ హౌస్ ఫుల్ బాటిల్స్, 4 రాయల్ స్టాగ్ ఫుల్ బాటిల్ వాటి యొక్క విలువ 50 వేల రూపాయలుగా ఉంటుందని ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ గారు తెలియజేసిరు...

## మండలంలో ఎలుకల నివారణ మందు పంపిణీ కార్యక్రమం




పిట్టలవానిపాలెం, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: రైతులకోసం చేపడుతున్న సామూహికంగా ఎలుకల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని తమ పంటను కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి మన్నవ నాగరాజు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద ఎలుకల నివారణ మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ కోసం చేపట్టిన సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం ఎంతగానో సత్ఫలితాలనిస్తుందన్నారు. ఎలక చాలా తెలివైన జంతువని దానిని నిర్మూలనకుమరింత తెలివిగా వ్యవహరించాలన్నారు. ఎలుక పంటను సుమారుగా 15 నుంచి 20 శాతం వరకు నష్టం కలిగిస్తుందని చెప్పారు. ఈ నేపథ్యంలో రైతులు చాలా అప్రమత్తంగా ఉంటూ ఎలుకల బెడద నుంచి తమ పంటను కాపాడుకోవాలని సూచించారు. ఎలుకల నివారణ మందు ఎలాంటి వాసన లేకుండా ఉండటం వలన ఎలుక ఆ మందుని తిని 4,5 రోజులలో చనిపోతుందని చెప్పారు. ఈ మందును ఎలుక ఉన్న కన్నము వద్ద ఉంచాలని అయన సూచించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ గౌరీ దేవీ విజయకుమారి మునీర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు,గుడార అంకయ్య, శివ తేజస్విని గ్రామ రైతులు, తదితరులు పాల్గున్నారు.

# కోటి రూపాయలతో పాఠశాల నిర్మాణానికి కృషి చేస్తాం: ఎమ్మెల్యే సింహాద్రి





కోడూరు, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: నాడు-నేడు పదకం కింద కోటి రూపాయలతో నూతన పాఠశాల నిర్మాణం జరుగుతుందని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి అన్నారు. మందపాకల గ్రామంలో విద్యార్థుల అవసరాల దృష్ట్యా తాత్కాలికంగా ఆర్ సి ఎం పాఠశాలలో తరగతి గదులు ప్రారంభం. ఈ సమావేశంలో అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి మాట్లాడుతూ సమాజంలో ప్రతి వ్యక్తి తమ బిడ్డల భవిష్యత్తు కోసం గ్రామాల అభివృద్ధి కోసం ముందుకు సాగితే ప్రతి గ్రామంలో అభివృద్ధికి బాటలు పడతాయని అన్నారు. కోడూరు మండల పరిధిలోని మందపాకల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల లేకపోవడంతో అక్కడ విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదవలేక ఇబ్బంది పడుతున్నారని ఆ గ్రామస్తులు గ్రామ యువత కోడూరు విద్యాశాఖ ఆధ్వర్యంలో తాత్కాలికంగా గ్రామంలోని ప్రైవేటు స్థలంలో తరగతులు ఏర్పాటు చేసి రెండేళ్ళగా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులకు అండగా నిలవడమే కాకుండా వారి సమస్యలు స్థానిక ఎమ్మెల్యేకి వివరించి శాశ్వత పరిష్కారానికి మార్గం సుగమం చేసుకున్నారు. ప్రస్తుతం ప్రైవేటు స్థలంలో తరగతులు నిర్వహించేందుకు ఇబ్బందులు తలెత్తగా ఈ విషయాన్ని గ్రామ యువత ఎమ్మెల్యే సింహాద్రి తో పాటు దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నరసింహారావు దృష్టికి తీసుకు వెళ్లాగా. పరిస్థితిని గమనించిన స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి తాత్కాలికంగా గ్రామంలో నిర్విరామంగా ఉన్న ఆర్ సిఎం పాఠశాలలో విద్యార్థుల కోసం తరగతి గదులను నడుపుకునేందుకు చొరవ చూపించి ఆర్.సి.యం పాఠశాలలో తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా తమ గ్రామంలో విద్యార్థులకు పాఠశాల లేని లోటు స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి తీర్చారని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామంలో 120 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరటం గొప్ప విషయమని అందుకు కృషి చేసిన కోడూరు విద్యా కుటుంబం సేవలు గ్రామస్తుల కృషి మరువలేనిదని అన్నారు. విద్యార్థుల అవసరాల దృష్ట్యా త్వరలోనే నాడు -నేడు పథకం కింద కోటి రూపాయల వ్యయంతో నూతన పాఠశాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. స్థల సేకరణ అనంతరం 55 లక్షల రూపాయలతో 5 తరగతి గదులు 45 లక్షల రూపాయలతో పాఠశాల అభివృద్ధి పనులు చేయనున్నట్లు రవేష్ బాబు తెలిపారు. గ్రామస్తులంతా ఐక్యమత్యంతో ముందుకు సాగితే ఏ విధమైన అవరోధాలు తలెత్తకుండా గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అడిగిన వెంటనే గ్రామంలోని ఆర్.సి.యం పాఠశాలను ఇచ్చేందుకు అంగీకరించిన విజయవాడ బిషప్ రంగారావు, కృష్ణాపురం ఆర్సీఎం చర్చి ఫాదర్ ప్రకాష్ కు రమేష్ బాబు, నరసింహారావు లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పరిసే మాధవరావు, జడ్పిటిసి అభ్యర్థి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ, సర్పంచ్ అద్దంకి శివప్రసాద్, హెచ్ఎం నాగమణి, విద్యా కమిటీ చైర్మన్ నవీన్, నేతలు కడవకల్లు శ్రీనివాసరావు, నాగమల్లేశ్వరరావు, తాత శ్రీరామ్మూర్తి, ఎంపీటీసీ అభ్యర్థి వెంకటేశ్వరరావు, అధిక సంఖ్యలో నేతలు, కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: కంచికచర్ల మండలంలోని కునికినపాడు గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన మండపంలో గ ణనాథునికి శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ,ముందుగా తమ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ జగన్ మోహన్ రావుకి పార్టీ నాయకులు, కార్య కర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ వినాయకచవితి వేడుకల్లో పా ల్గొనడం ఆనందంగా ఉందని ,ఆ గణనాథుని ఆశీ స్సులతో విద్యలన్నీ తొలగి నియోజకవర్గ ప్రజలు సు ఖశాంతులతో జీవనం సాగించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు ,కరోనా నియమ నిబంధనల మేరకు వినాయక చవితి వేడుకలను ప్రజలు ఇళ్లలోనూ ,ప్రైవేటు స్థలాల్లో ఏర్పాటు చేసిన ప్రతిమల వద్ద పరిమిత సం ఖ్యలో పాల్గొని పూజలు చేయడం అభినంద నీ య మన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు పా ల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పోషణ మహోత్సవం



కారంపూడి, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఈరోజు బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు కరోనా టైంలో మనం చాలా జాగ్రత్తలు పాటించాలి తప్పనిసరిగా హెడ్ వాష్ చేసుకోవడం వల్ల మనకు 55% అంటు వ్యాధులు రాకుండా ఉంటాయి మనం ఆహారం తినే ముందు మూత్ర మలవిసర్జన చేసిన తర్వాత తప్పనిసరిగా హ్యాండ్ వాష్ చేసుకోవాలి మాస్క్ ధరించి భౌతిక దూరం పాటించాలని %ూచీవీ% లు పిల్లలకు వివరించారు ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ డి.అరుణ కుమారి ఏ.ఎన్.ఎం రమాదేవి అంగన్వాడీ టీచర్లు %ూ%.సుహాసిని, %ఎ%.శకుంతల,%ూ% నరసమ్మ ,%ఎ%. గీతాంజలి,%ఎ%. సైదమ్మ ,%దీ%. లక్ష్మీ బాయి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై తెదేపా నిరసన గళం



నర్సాపురం, సెప్టెంబర్ 15 ప్రజాపాలన ప్రతినిధి : రైతుల సమస్యలపై తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు నరసాపురం పట్టణంలో బుధవారం తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, పార్టీ నాయకుడు కొవ్వలి రామ్మోహన్ నాయుడు (ఎన్నారై)ల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీఎత్తున తరలివచ్చి వినూత్నరీతిలో నిరసన తెలియజేశారు. శివాలయం సెంటర్ నుండి ఎడ్లబండిపై వట్టణ వీధులలో భారీ ర్యాలీతో "రైతులను బ్రతికించండి అన్నదాతను కాపాడండి" అనే నినాదాలతో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని సబ్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ కు రైతుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు మాట్లాడుతూ ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల ధరలను విపరీతంగా పెంచారని సబ్సిడీ తగ్గించారని రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం సొమ్మును నేటికీ పూర్తిగా చెల్లించకుండా రైతులను అప్పుల ఊబిలో ముంచారని ఆక్వా రైతులకు ఫీడ్ పై ఉన్న సబ్సిడీని పూర్తిగా తొలగించారని ఫీడ్ ధరలను విపరీతంగా పెంచారని రొయ్యల, చేపల రైతులకు సరైన మద్దతుధర లేకపోవడంతో వారు తీవ్రనష్టాల పాలవుతున్నారని స్వతంత్రం వచ్చిన తర్వాత రైతులు ఇంత దౌర్భాగ్య పరిస్థితిని ఎన్నడూ ఎదుర్కోలేదని ప్రభుత్వం రైతు వ్యతిరేక ధోరణిని అవలంభిస్తోందని దీనిపై తెలుగుదేశం పార్టీ రైతుల పక్షాన పోరాటం సాగిస్తోందని ఆయన అన్నారు. కొవ్వలి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాలపై రైతు సమస్యలపై సమస్యలపై ఈ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని ముఖ్యమంత్రి వైయస్ జగన్ రైతు వ్యతిరేక ధోరణి అవలంభిస్తున్నారని ఆక్వా రైతులకు ఫీడ్ కిలోకు 40 రూపాయలు పెరగగా రొయ్యల ధర మాత్రం కిలోకు 90 రూపాయలు తగ్గిందని వరి రైతులు ఐదునెలలు శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన ప్రభుత్వం మరొక ఐదునెలల వరకు వారి సొమ్మును జమ చేయకపోవడంతో వారు రుణాలపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని రైతు వెన్నెముక విరిగేలా ప్రభుత్వం వ్యవహరించడం గర్హనీయమని తాము రైతులకు అండగానిలిచి వారి తరఫున పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ పసుపులేటి రత్నమాల, పార్టీ నాయకులు కొప్పాడ రవీంద్ర, రాయుడు శ్రీరాములు, భూపతి నరేష్, భూపతి మంగయ్య నాయుడు, జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, గుగ్గిలపు వీర వెంకట సత్యనారాయణ, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, గుబ్బల నాగరాజు, పాలూరి బాబ్జి, సింగంశెట్టి తాతాజీ, కాగిత వెంకటేశ్వరరావు, గోరు సత్యనారాయణ, చిటికె రామ్మోహన్రావు, నక్క ఆనంద్, తిరుమాని శశిదేవి, పెమ్మాడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ రంగంలో విశ్వేశ్వరయ్య సేవలు ఎనలేనివి: ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి




నరసరావుపేట, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: ఇంజినీరింగ్ రంగంలో అసాధారణ ప్రతిభ తో ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణాలను ఆవిష్కరించి,దేశ ఖ్యాతిని చాటిన ఘనుడు భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి,ఎంపీ,గారు కొనియాడారు. ఇంజనీర్స్ డే ను పురస్కరించుకుని నరసరావుపేట మున్సిపల్ కార్యాలయంలో విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని ఆవిష్కరించి, వారికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ,ఎమ్మెల్యే ,ఎంపీ , మాట్లాడుతూ..విశ్వేశ్వరయ్య మార్గదర్శకత్వంలో నిర్మాణాలు నేటికీ చెక్కు చెదరలేదని, అయన ఈ రంగానికే వన్నె తెచ్చారని అన్నారు. ఇంజిరింగ్ రంగంలో రాణించ దలచిన విద్యార్థులు ఆయన స్ఫూర్తితో అడుగులు వెయ్యాలని సూచించారు. దేశానికి మంచి నిర్మాణాలను ఆవిష్కరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం అవరణంలో మొక్కలు నాటారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి ,లైసెన్స్ ఇంజనీర్ కొమ్మిసాని కమలాకర్ రెడ్డి , డీఈ ,మరియు ఇంజనీరింగ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ సభ్యత్వ క్యాంపెయిన్




పొన్నూరు, సెప్టెంబర్ 15 ప్రజా పాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పొన్నూరు మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ క్యాంపెయిన్ బుధవారం చింతలపూడిలొ నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమావేశమై ఉపాధ్యాయులకు ప్రభుత్వపరంగా రావాల్సిన పెండింగ్ బకాయిలు, పి ఆర్ సి, టి ఏ బిల్లులు, మెడికల్ రియంబర్స్మెంట్, లోన్లు తదితర అంశాలపై చర్చించడం జరిగింది. ప్రభుత్వం త్వరితగతిన ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం. వెంకటేశ్వర్లు, ఎస్కే. నయుం , ఎం ఎం ఖుద్దూస్, జావేద్, బాలకృష్ణ కిరణ్, మారు దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎలుకల నివారణ మందు పంపిణీ



పొన్నూరు, సెప్టెంబర్15 ప్రజా పాలన ప్రతినిధి:వరి పైరు ను నాశనం చేసే ఎలుకలను నివారించేందుకు పొన్నూరు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు బుధవారం ఎలుకల నివారణ మందులు ఉచితంగా బ్రో మో డేయలీన్ పంపిణీ చేశారు. మండల పరిధి మామిళ్ళపల్లి గ్రామంలోని రైతు భరోసా కేంద్రం లో సర్పంచ్ జాలాది యానాది రావు ఆధ్వర్యంలో గ్రామంలోని రైతులకు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచి జాలాది మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఉచితంగా ఎలుకల నివారణ మందులు పంపిణీ చేస్తుందని రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని అధిక దిగుబడులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం పై కేసు నమోదు



పొన్నూరు సెప్టెంబర్ 15ప్రజా పాలన ప్రతినిధి : తన కూతురు కనిపించకుండా పోయిందని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పొన్నూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో మహిళా మిస్సింగ్ కేసు బుధవారం నమోదైంది. పట్టణ ఎస్ఐ. హసీమ్ తెలిపిన వివరాల ప్రకారం 21వ వార్డు పోస్ట్ ఆఫీస్ రోడ్డు కు చెందిన జోగేంద్ర సింగ్ కుకు వహ తన కుమార్తె దీపిక భర్త దీపక్ తో కలిసి తాడేపల్లి గూడెం లో నివాసం ఉన్నట్లు తెలిపారు. ఆగస్టు 12 రాఖీ పండుగ సందర్భంగా తన కుమార్తె దీపిక పొన్నూరు వచ్చిందని ఈనెల 11 వ తారీకు అర్ధరాత్రి రెండు గంటలకు దీపిక కనబడకుండా వెళ్లిపోయిందని తన అల్లుడు దీపక్ ఫోన్లో అడుగగా తనకేమీ తెలియదని జవాబులు ఇచ్చారన్నారు. తమ కుమార్తె కనిపించకుండా పోవడంతో లోకేంద్ర సింగ్ కు కువహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ. తెలిపారు.

# రైతుల భూ సమస్యల పరిష్కారానికి కృషి



గుంటూరు, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: రైతులకు గడ్డుగా మారిన భూ సమస్యలకు పరిష్కారం జరిగేలా కృషి చేస్తున్నట్లు నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలతో రైతులు పడుతున్న ఇబ్బందులు తొలిగించి వారికి మేలు చేకూర్చేందుకు రైతు సదస్సును ఎంపీ, ఎమ్మెల్యే ఏర్పాటు చేయించారు. మాచర్ల పట్టణంలోని, వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ దినేష్ కుమార్, ఆర్డీఓ పార్థసారథి, మాచర్ల నియోజక వర్గంలోని రెవెన్యూ అధికారులు పాల్గొనగా.. వారికి రైతులు వారి వారి భూ సమస్యలని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు మాట్లాడుతూ.. రోజూ తమ వద్దకు వచ్చే ప్రజల్లో భూ సమస్యలు ఉన్న వారే అధికంగా ఉంటారని అన్నారు. రైతులు వారి భూములు ఆన్లైన్ కాకపోవటంతో పంటను అమ్ము కునేపుడు, ప్రభుత్వ రాయితీలు పొందలేక పోతున్నారని అన్నారు. రైతులు వారి సమస్యలు విన్నవించుకునేందుకు వీలుగా.. రాష్ట్రంలోనే తొలిసారిగా రొంపిచర్ల లో రైతు సదస్సుకు శ్రీకారం చుట్టామని, అప్పుడు 1100 దరఖాస్తులు రాగా అందులో 600 దరఖాస్తు దారుల సమస్యలు పరిష్కారం అయ్యాయి అని అన్నారు. నేడు మాచర్లలో రెండో సారి ఈ సదస్సు నిర్వహించినట్లు చెప్పారు. రైతులు ఈ సదస్సులను వినియోగించుకోవాలని సూచించారు. అన్ని మండలాల్లో ఈ సదస్సులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం లో జాప్యం ఉండకూడదని, నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై చర్యలు తీసుకుంటామని జెసి దినేష్ కుమార్ అన్నారు. రైతులకు జెసి భూ వ్యవహారాల విషయాలను వివరించారు. ఎంపీ, ఎమ్మెల్యే ల సమక్షంలో అందించిన రైతుల భూ సమస్యలని జెసి పరిశీలించి, వాటి పరిష్కారానికి చొరవ చూపారు.

## ఘనంగా డాక్యుమెంట్ రైటర్ రవి జన్మదిన వేడుకలు



నరసరావుపేట, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట పట్టణానికి చెందిన డాక్యుమెంట్ రైటర్ అరిపిరాల రవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపి రెడ్డి యూత్ అధ్యక్షులు, వైసిపి నాయకులు పంగులూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ డాక్యుమెంట్ రైటర్ రవి జిల్లా రిజిస్టర్ ఆఫీస్ లో ఎంతో సేవ చేశారని అన్నారు. మంచితనానికి మారుపేరుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసే వారని అన్నారు. నరసరావుపేట నియోజక వర్గం లో మంచి పేరు తెచ్చుకున్న రవికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత పాలనే జగనన్న లక్ష్యం

## పౌర సేవలలో అవినీతికి పాల్పడితే ఉద్వాసన తప్పదు

## గుడ్ మార్నింగ్ విజయవాడ సెంట్రల్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : దేశంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల కన్నా మిన్నగా.. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు మెరుగైన, అవినీతి రహిత పాలన అందిస్తున్నారని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు అన్నారు. గుడ్ మార్నింగ్ విజయవాడ సెంట్రల్ కార్యక్రమంలో భాగంగా 60వ డివిజన్ వాంబేకాలనీ జి.బ్లాక్ లో వైఎస్సార్ సీపీ డివిజన్ కో-ఆర్డినేటర్ బెవర నారాయణతో కలిసి ఆయన పర్యటించారు. ఇంటింటికి తిరిగి స్థానిక సమస్యలపై ఆరా తీశారు. తాగునీరు, పారిశుద్ధ్యంపై ఎక్కువ ఫిర్యాదులు అందడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అవసరమైన చోట్ల బోర్లు వేయించడంతో పాటు తాగునీటి పంపులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోజుకి రెండు పూట్ల గంట చొప్పున కచ్చితంగా మంచి నీటి సరఫరా జరగాలన్నారు. పౌరులకు అందించే సేవలలో అక్రమాలకు, అవినీతికి పాల్పడితే.. ఏ స్థాయి ఉద్యోగికైనా ఉద్వాసన తప్పదని హెచ్చరించారు. పారిశుద్ధ్య నిర్వహణపై సచివాలయ సిబ్బంది, శానిటరీ ఇన్ స్పెక్టర్ నిరంతరం పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. కాలనీలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని మురుగు కాల్వలలో పూడికను ప్రతిరోజు తొలగించాలన్నారు. డివిజన్ లోని ప్రమాదకర మలుపుల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

స్థానిక పార్కులో ఆకతాయిలు చొరబడకుండా ప్రహరీని నిర్మించాలని సూచించారు. అనంతరం శాసనసభ్యులు మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో నగరంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఒక్క 60వ డివిజన్ లోనే రెండేళ్లలో రూ. 4 కోట్ల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. అందులో రూ. కోటి విలువైన పనులు ఇప్పటికే పూర్తికాగా.. రూ. 3 కోట్ల పనులు వివిధ దశలలో ఉన్నట్లు తెలియజేశారు. డివిజన్ లో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికై మున్సిపల్ కమిషనర్ తో ఇప్పటికే మాట్లాడటం జరిగిందన్నారు. వాంబే కాలనీ సి బ్లాక్ నుండి గుణదల రోడ్డు వరకు రైల్వే ట్రాక్ వెంబడి 80 అడుగుల బీటీ రోడ్డు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. శ్రీకాకుళం కార్డుదారుల సమస్యను కూడా కొద్దిరోజుల్లో పూర్తిగా పరిష్కరిస్తామని హామీనిచ్చారు. అప్పటివరకు పోర్టబిలిటీపై వారికి క్రమం తప్పకుండా రేషన్ అందించవలసినదిగా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కె.దుర్గారావు, రాజా, సుభానీ, ఇస్మాయిల్, జోనల్ కమిషనర్ రాజు, ఈఈ శ్రీనివాస్, డీఈ గురునాథం, వీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విజ్ఞాన్ నిరులాలో ఇంజినీర్స్ డే వేడుకలు



గుంటూరు, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: భారత దేశపు తొలితరం ఇంజనీర్ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా బుధవారం గుంటూరు, పలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ నిరులా మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ డే ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాధిక తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు – 1 ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ పి. శ్రీనివాస్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ బాబు మాట్లాడుతూ.. విద్యార్థులు ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం నుండే భవిష్యత్ ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ప్రిన్సిపల్ రాధిక మాట్లాడుతూ..యావత్ ప్రపంచం గర్వించదగ్గ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని, విద్యార్థులు ఆయన్ని ఆదర్శంగా తీసుకుని అన్ని రంగాల్లో నిష్ణాతులు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి నివాళి అర్పించారు.

## దిశ చట్టం ప్రచారానికే పరిమితం...అబ్దుల్ అజీజ్



నెల్లూరు సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: మహిళలకు అండగా నిలవాల్సిన దిశ చట్టం చివరికి ప్రచారాలకె పరిమితమై రక్షణ కరువైందని నెల్లూరు పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడు ,కావలి నియోజకవర్గ ఇంచార్జ్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. ప్రసన్న రాణి పై జరిగిన సంఘటన ను ప్రచార మాధ్యమాలలో చూసీ స్పందించి ఎస్పీ విజయ్ రావుతో ఫోన్లో మాట్లాడి మహిళకు న్యాయం చేయాలని కోరారు. బుధవారం టిడిప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఒంటరి మహిళ ప్రసన్న రాణి తన కుటుంబ పోషణ నిమిత్తం ఇల్లు బాడుగకు ఇవ్వగా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తుండగా ,ఇల్లు ఖాళీ చేయమని తెలపగా వైకాపా నేత వేమిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి అసభ్య పదజాలంతో దుర్భాషలాడి చంపేస్తానని చెప్పడం సరైన ధోరణి కాదని అన్నారు.అంతేకాకుండా ఫెంక్షన్ రాకుండా అడ్డుకోవడం ఘనకార్యం అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఒక మహిళ ఎస్సై విచారణ చేపట్టకుండా బేడీలు వేసుకొని తీసుకొని వెళ్తాను అని బెదిరించడం హేయమైన చర్య అని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో మహిళలకు అండ లేకుండా పోయిందని వాపోయారు.

## వైకాపా ప్రభుత్వంతో రైతులకు కష్టాలు తప్పవు: బీద రవిచంద్ర ,అజీజ్



నెల్లూరు సెప్టెంబర్ 15 ప్రజాపాలన ప్రతినిధి :బీద రవిచంద్ర మాట్లాడుతూరెండున్నర సంవత్సరాల వైసిపి పాలనలో రైతులకు కష్టాలు తప్పవని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ,నెల్లూరు పార్లమెంట్ తెదేపా జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ లు తెలిపారు. బుధవారం తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సమస్యలు, నష్టాలు వర్ణనాతీతం అన్నారు.వైసీపీ ప్రభుత్వం రైతుల సమస్యలపై చేస్తున్న ప్రకటనలకు, అమలుకు చాలా తేడా ఉంది.వైసిపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై మీడియా ద్వారా ఎన్నోసార్లు తెలియజేసిన పట్టించుకునే పరిస్థితి వైసీపీ ప్రభుత్వం లేదు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వ్యవసాయాన్ని పండుగలా మారుస్తానని ప్రగల్భాలు పలికిన జగన్మోహన్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక రైతులను కష్టపెట్టడం తప్ప మరో పని చేయటం లేదని అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో భూసార పరీక్షల దగ్గరనుంచి పంటలు పంటలు పండించి, అవి అమ్మే వరకు పూర్తి బాధ్యత చంద్రబాబు నాయుడు తీసుకునేవారని అన్నారు.ఆంధ్ర రాష్ట్రంలో అన్ని డ్యాములలో నీరు పుష్కలంగా ఉన్నా, క్రాఫ్ హాలిడే గురించి చర్చించుకుంటున్న ఏకైక రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం.భారతదేశంలో అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం తెలిపారు. నూతనంగా ఏర్పడిన తెలుగు రైతు పార్లమెంట్ కార్యవర్గానికి నా అభినందనలు.అన్నదాతల కంటతడి రాష్ట్రానికి మంచిది కాదు..భారతదేశంలో అత్యధిక సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఆంధ్ర రాష్ట్రం అని అన్నారు.గతంలో భారతదేశంలో,వ్యవసాయంలో రెండో స్థానంలో ఉన్న రాష్ట్రం ఇప్పుడు ఆఖరి స్థానానికి రావడం దారుణం తెలిపారు.ఆంధ్ర రాష్ట్రం లో నీరు పుష్కలంగా ఉన్నా , గిట్టుబాటు ధర లేక పంట పండించడానికి రైతులు ముందుకు రాకపోవడం బాధాకరం అన్నారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి కేటాయించిన మూడు వేల కోట్లు ఏమైపోయాయని ప్రశ్నించారు.రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేశారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఎక్కువ తేమ శాతాన్ని జగన్ మోహన్ రెడ్డి రైతుల దగ్గర తీసుకుంటున్నారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రైతుల కోసం ప్రవేశపెట్టిన 20 సంక్షేమ పథకాలు ఏమైపోయాయి.పక్క రాష్ట్రాల్లో ఎవరూ పెట్టనీ మీటర్లు ఆంధ్రరాష్ట్రంలో పెట్టి రైతులకు అన్యాయం చేస్తున్నారు. కేంద్రం చెప్పినట్లు వ్యహరిస్తున్నారని అన్నారు.1010 వ రకం ధాన్యాన్ని రైతుల వద్ద కొనుగోలు చేయకుండా ఆపేశారు.తెలుగుదేశం పార్టీ పోరాటం చేసిన తరువాత ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చారు.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని రైతులను అప్పులపాలు చేశారని ఆరోపించారు.జగన్మోహన్రెడ్డి రైతుల పై వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా రేపు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఉంది ఇందులో రైతులు రైతు సంఘాల నాయకులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి....పై కార్యక్రమంలో జెన్నీ రమణయ్య, రైతు రాష్ట్ర కార్యదర్శి గున్నయ్య, అన్నం దయాకర్ గౌడ్, సంపత్ యాదవ్, నూతన నెల్లూరు పార్లమెంట్ తెలుగు రైతు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిఆర్‌సి లో జరిగిన తీర్మానాలను ఏకగ్రీవంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపుతాం





ఒంగోలు సెప్టెంబర్ 15 ( ప్రజా పాలన) ప్రజల దాహార్తిని తీర్చడానికి వెలుగొండ ప్రాజెక్టు పనులను రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చేపడుతుందని జిల్లా ఇన్చార్జీ మంత్రి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పినిపె విశ్వరూప్ తెలిపారు. బుధవారం జరిగిన డి.ఆర్.సి.లో ఏకగ్రీవంగా తీర్మానం చేసి సి.ఎమ్. కు, కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ కి నివేదిక పంపుతామని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై జిల్లా సమీక్షా మండలి సమావేశం స్థానిక స్పందన సమావేశ మందిరం లో జరిగింది. వైద్య, రెవిన్యూ, గృహనిర్మాణాలు, గ్రామీణ నీటి సరఫరా, వెలుగొండ ప్రాజెక్ట్ అంశాల పై సుదీర్ఘంగా కమిటీ సభ్యులు చర్చించారు.జిల్లా అభివృద్ధి కి మండలిలో చర్చించిన అంశాలపై అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి.. విశ్వరూప్ చెప్పారు. ఎన్ని ప్రతిబంధకాలు ఎదురైనప్పటికి 2002 సెప్టెంబరు నాటికి వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు. గజెట్ ల్లో పేరులేదని ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దన్నారు. ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, 15 లక్షల జనాభాకు, ఐదు లక్షల ఎకరాలకు సాగునీరు అందనుందని మంత్రి తెలిపారు. కోవిడ్ మూడవ దశ ను సమర్థంగా ఎదుర్కోవడానికి వైద్య శాఖ సిద్ధంగా ఉండాలని, 25 లక్షల మందికి కోవిడ్ నివారణ టీకా చేయాలని ఆయన సూచించారు. ఔషధాల కొరత, ఆసుపత్రులలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. గృహ నిర్మాణాలు వేగంగా పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.అధిక ధరలతో పేదలు ఇసుక కొనలేక ఇబ్బందులు పడుతుంటే పక్కా గృహాల నిర్మాణం ఎలా ముందుకు సాగుతాయని విద్యుత్ శాఖ మంత్రి శ్రీ బాలినేని శ్రీనివాస రెడ్డి అధికారులను ప్రశ్నించారు. ఇసుక సరఫరా చేసే బాధ్యత ప్రైవేట్ సంస్థకు ప్రభుత్వం అప్పగిస్తే పేదలు తీసుకువెళ్లే ఇసుక వాహనాలపై కేసులు ఎందుకు పెడుతున్నారని నిలదీశారు. పేదలు ఇళ్ల నిర్మాణానికి తెచ్చుకుంటే ఎలాంటి ఆంక్షలు లేవని ఆయన చెప్పారు. ప్రైవేట్ సంస్థకు లబ్ధి చేకూరేలా అధికారుల తీరు ఉందని అసహనం వ్యక్తం చేశారు. గుండ్లకమ్మ పరివాహక ప్రాంతంలో ఇసుక రేవులకు అనుమతి ఇచ్చే అంశం పై అధికారులు పరిశీలించాలన్నారు. జగనన్న కాలనీలలో విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి బాలినేని హామీ ఇచ్చారు. శాసన సభ్యులు ప్రస్తావించిన అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి తో చర్చిస్తామన్నారు. భూమి ఆన్లైన్ ప్రక్రియలో అక్రమాలకు పాల్పడిన రెవిన్యూ అధికారుల పై చర్యలు తీసుకోవాలని సూచించారు. మధ్య తరగతి కుటుంబాలకు తక్కువ ధరకే ఇంటి నివేశన స్థలాల కేటాయింపుల కార్యక్రమాన్ని వేగంగా చేపట్టాలని మంత్రి బాలినేని కోరారు. ఇందుకోసం భూమి గుర్తించాలన్నారు.రాష్ట్ర పునర్విభజన చట్టం మేరకే వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ స్పష్టం చేశారు. ఆ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఆదిత్యానాథ్ దాస్ కేంద్రానికి లేఖ రాశారని, విద్యా శాఖ మంత్రి తెలిపారు. కేవలం అచ్చుతప్పు వల్ల గజిట్ నోటిఫికేషన్లో వెలుగొండ ప్రాజెక్ట్ పేరు రాలేదని మంత్రి. అన్నారు. టన్నెల్ నిర్మాణం, ఆర్.ఆర్. కాలనీలు శరవేగంగా సాగుతున్నాయని, వచ్చే సంవత్సరం కృష్ణా జలాలు జిల్లాకు వస్తాయని మంత్రి ఆదిమూలపు సురేష్ పునరుద్ఘాటించారు. డి.పి.ఆర్.ను సత్వరమే ప్రభుత్వానికి పంపాలని, రెగ్యులర్ ఎస్.ఇ.ని నియమించాలన్నారు. పుల్లల చెరువు మండలం లోని 11,500 ఎకరాలు సాగులోకి వచ్చేలా టి.వి కాలువను పొడిగించకుండా పనులను నిలిపివేసిన గాయత్రి కన్స్ట్రక్షన్స్ కు ఎందుకు నోటీసులు ఇవ్వలేదని అధికారుల పై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సహజ వనరులు కాపాడే క్రమంలో ఇసుక పేరుతో పేదలను ఇబ్బంది పెట్టరాదన్నారు.వెలుగొండ ప్రాజెక్ట్ గెజిట్లో చేర్చడానికి డి.పి.ఆర్. త్వరగా పంపాలని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. కేంద్రం దృష్టి కి తీసుకువెళ్తానని ఎంపీ మాగుంట చెప్పారు. జిల్లా ప్రజల అవసరాల కోసం నిర్మిస్తున్న ప్రాజెక్ట్ త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మిగుల జలాల ఆధారంగా చేపట్టే ప్రాజెక్ట్ పై తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు సరికాదన్నారు. నిర్వాసితులకు ఆర్.ఆర్ ప్యాకేజి త్వరగా అందేలా చూడాలన్నారు. సత్వరమే ప్రోటోకాల్ సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు. రెవిన్యూ సమస్యలు రెండు నెలలలో పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ చెప్పారు. జగనన్న కాలనీలను ప్రైవేట్ లేఅవుట్ మాదిరిగా మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తామని కలెక్టర్ తెలిపారు. స్పందనలో వస్తున్న అర్జీలు 70 శాతం భూ సమస్యలమీద ఉన్నాయన్నారు. భూ సమస్యల పై అన్ని సచివాలయాల స్థాయి లో అర్జీల స్వీకరణ కు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. భూమి ఆడిట్ చేస్తున్నామని, ప్రభుత్వ భూములన్నీ స్వాధీనం చేసుకుంటామన్నారు. మార్టూరు ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు చేస్తున్నందున స్థలం. గుర్తించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని, ఆ మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రామాయపట్నం పోర్టు రానుందని ఇలాంటి పెద్ద ప్రాజెక్టులతో జిల్లా పురోగతి సాధిస్తుందన్నారు. 30. వేల ఇళ్ల స్థలాల సమస్య హైకోర్టులో ఉందని, రిట్ పిటీషన్ దాఖలు చేశామని, త్వరలోనే తుది తీర్పు వెలువడుతుందన్నారు. మండలిలో సభ్యులు చర్చించిన అంశాలన్నింటిపై తగిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు తెప్పించడం, డెడ్లైన్ విధించి త్వరగా పూర్తయ్యేలా మంత్రులు సహకరించాలని శాసన మండలి సభ్యులు శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి కోరారు. ఆక్రమాలకు పాల్పడిన కందుకూరు, అద్దంకి ఎమ్.ఇ.ఓ. లపై విచారణ జరపాలన్నారు.చీరాల విద్యుత్ సరఫరా లో లోఓల్టేజీ సమస్య పరిష్కరించాలని ఎమ్.ఎల్.సి. పోతుల సునీత మంత్రిని కోరారు. విలువైన భూములు ఆక్రమణలకు గురయ్యాయని, ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ పరివర్తకాల మరమ్మతుల షెడ్డులో 70 లక్షలు విలువ చేసే సామాగ్రి ఆపహరించిన గుత్తేదారుడికే నుతన ప్రాజెక్ట్ ఇవ్వడం ఏమిటని కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. అపహరణకు గురైన సామాగ్రి రికవరి చేయకుండానే లక్షలు విలువచేసే ప్రాజెక్ట్ ను రెండు సార్లు నోటీసులు అందుకున్న సదరు వ్యక్తికే ఇవ్వడం ఏమిటన్నారు. ఉలవపాడు మండలంలో 19.99 లక్షలు పేద మహిళల సొమ్ము కాజేసిన వెలుగు సిబ్బందిపై ఏం చర్యలు తీసుకున్నారని, గత సమావేశంలో ప్రశ్నించినప్పటికి ఫలితం లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న జగనన్న కాలనీలకు జె.పి. వెంచర్ సంస్థ సహకరించడం లేదని మంత్రికి ఫిర్యాదు చేశారు. ఇసుక సమస్య తొలగించి పేదల గృహాలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి 90 రోజులలో స్థలం చూపడం లేదన్నారు. కోట్ల విలువైన ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ఉన్నాయని వాటిపై దృష్టి సారించి తిరిగి స్వాధీనం చేసుకోవాలన్నారు.సాగర్ జలాలు ఆయకట్టు చివరి భూములకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చీరాల శాసన సభ్యులు కరణం బలరాం మంత్రులను కోరారు. సాగర్ వరద నీటిని లెక్కల్లోకి తీసుకోరాదని చెప్పారు. రైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు. చేనేత కాలనీ విద్యుద్దీకరణకు డబ్బులు చెల్లించినా స్థంబాలు వేయడం లేదని మంత్రి కి ఫిర్యాదు చేశారు. గృహాల నిర్మించుకోవడానికి ఆసక్తి చూపేవారికి పక్కా గృహాలు మంజూరు చేయాలన్నారు. నాటుసారా తయారీని అరికట్టాలని కోరినప్పటికీ ఎలాంటి చర్యలు లేవని గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు మంత్రి కి ఫిర్యాదు చేశారు. ప్రాజెక్ట్ నిర్వాసితులకు గృహాలతో పాటు ఖాళీస్థలాలకు పరిహారం అందించాలని, ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని,కోరారు. పేదలు ఇళ్లు నిర్మించుకుంటూ ఇసుక తెచ్చుకుంటున్న వారిపై కేసులు నమోదు చేయడం అన్యాయమన్నారు. పంచాయతీ కార్యదర్శి 32 లక్షలు కాజేశారని ఫిర్యాదు చేస్తే ఇంతవరకు చర్యలు తీసుకోలేదని మంత్రుల దృష్టికి తెచ్చారు. భూమి ఆన్లైన్ అక్రమాలు అరికట్టాలన్నారు. గ్రామాలకు త్రాగునీరు పంపిణీ చేసినందుకు రవాణా ఛార్జీలు కోట్ల రూపాయల బిల్లులు 21 నెలలుగా కోవిడ్ మూడవ దశను ఎదుర్కొవడానికి అవసరమైన ఔషధాలు సిద్ధంగా ఉంచాలనిమార్కాపురం శాసన సభ్యులు శ్రీ కుందుర్రు నాగార్జున రెడ్డి మంత్రిని కోరారు. వెలుగొండ ప్రాజెక్ట్కాలువల కింద ఎన్ని చెరువులు నింపడానికి అవకాశాలు ఉన్నాయో స్పష్టత ఇవ్వాలన్నారు. గుండ్లకమ్మ రిజర్వాయర్లో అనధికార వేపల వేటను అరికట్టాలని సంతనూతలపాడు శాసన సభ్యులు శ్రీ టి.జె.ఆర్. సుధాకర బాబు మంత్రిని కోరారు. ప్రాజెక్ట్ ముంపు ప్రాంతాలలో అక్రమంగా నిర్మించిన ఇళ్లు తొలగించాలన్నారు. గుండ్లకమ్మ కాలువలలో చెట్లు తొలగించాలని, ప్రతిపాదించిన ప్రాంతంలో రహదారి నిర్మించాలన్నారు. ఫ్లోరైడ్ సమస్య అధికంగా ఉన్న కనిగిరిలోని డయాల్సిస్ కేంద్రం సామర్థ్యాన్ని 30 పడకలకు పెంచాలని కనిగిరి శాసన సభ్యులు శ్రీ బుర్రా మధుసూదన్ యాదవ్ మంత్రిని కోరారు. 50 పడకల ఆసుపత్రిని 100 పడకలుగా మార్చాలన్నారు. భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని, రహదారి విస్తరణలో భూమి కోల్పోయిన వారికి తక్షణమే పరిహారం చెల్లించాలన్నారు. సెబ్ అధికారులు లిక్కర్ వదిలేసి ఇసుక రవాణాపై దాడి చేస్తున్నారని ఆక్షేపించారు. ఇళ్లు నిర్మించుకోడానికి ఇసుక తెచ్చుకునే పేదలను పీల్చి పిప్పి చేస్తున్నారని మంత్రి దృష్టికి తెచ్చారు.దర్శి ప్రభుత్వ ఆసుపత్రుల లో మౌలిక సదుపాయాలు కల్పించాలని శాసన సభ్యులు శ్రీ మద్దిశెట్టి వేణుగోపాల్ మంత్రిని కోరారు. గత కోవిడ్ సెంటర్లో సేవలందించిన వారికి బిల్లులు చెల్లించలేదని మంత్రి దృష్టికి తెచ్చారు. సాగర్ వరద నీటిని విడుదల చేస్తుంటే వాటినే వాటాగా లెక్కించడం సరికాదన్నారు. జిల్లాలోని రైతుల అవసరాల కోసం చూడాలన్నారు. నీరు సరఫరా అయ్యేలాఈ సమావేశంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా జాయింట్ కలెక్టర్లు జె. వెంకట మురళి, టి.ఎస్. చేతన్, కె.ఎస్. విశ్వనాథన్, కె. కృష్ణవేణి, కందుకూరు సబ్ కలెక్టర్ అపరాజితా సింగ్, పి.డి.సి.సి. బ్యాంక్ ఛైర్మన్ మాదాపి వెంకయ్య, ఆర్.డి.ఓ.లు, జిల్లా అధికారులు, తదితరులు.. పాల్గొన్నారు.



# కెరీర్ సంద్రంలో కష్టాల కడలిని దాటేనా?



కొంత మందికి ఎన్ని అవకాశాలు దక్కినా అదృష్టం కలిసిరాదు. మలయాళీ ఫ్యామిలీ నుంచి వచ్చిన అనూ పరిస్థితి అదే. అమెరికా- చికాగోలో పుట్టి అక్కడే పౌరసత్వం పొందిన అను ఇమ్మాన్యుయేల్ ఇప్పటికీ టాలీవుడ్ లో బిగ్ కెరీర్ గురించి పాకులాడుతూనే ఉంది. తండ్రి తంకాచెన్ నిర్మించిన మలయాళ చిత్రం స్వప్న సంచారి చిత్రంతో చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన అను ఇమ్మానుయేల్ ఆ తరువాత నివీన్ పాలీ నటించిన యాక్షన్ హీరో బీజుతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చేసింది. తొలి సినిమా హిట్ కావడంతో ఆమెపై మన టాలీవుడ్ డైరెక్టర్ కన్ను పడింది. ఇంకేముందు నేచురల్ స్టార్ నాని నటించిన మజ్ను సినిమాతో టాలీవుడ్ కు పరిచయమైంది. దీంతో మలయాళీ ఇండస్ట్రీని పక్కన పెట్టేసి ఇక్కడే స్థిరపడాలని ప్రయత్నాలు మొదలుపెట్టింది. రాజ్ తరుణ్ తో కిట్టు వున్నాడు జాగ్రత్త... తమిళంలో విశాల్- మిస్కిన్ల చిత్రం తుప్పారి వాలన్ చిత్రాల్లో నటించింది. ఈ రెండూ సూపర్ హిట్ కావడంతో పెద్ద హీరోల చిత్రాల్లో నటించే ఛాన్స్ కొట్టేసింది. అయితే గోపీచంద్ తో చేసిన ఆక్సిజన్- పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తో చేసిన అజ్ఞాతవాసి... అల్లు అర్జున్ తో చేసిన నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా చైతో చేసిన శైలజారెడ్డి అల్లుడు బెల్లంకొండ శ్రీనివాస్తో చేసిన అల్లుడు అదుర్స్ ఏ మాత్రం బాక్సాఫీస్ వద్ద నిలబడలేకపోయాయి. ఊహించని విధంగా బాక్సాఫీస్ వద్ద బోర్లాపడ్డాయి. పెద్ద హీరోలతో కలిసి నటించే అవకాశం దక్కినా అవి ఫ్లాప్ లుగా నిలవడంతో అనుకి అవకాశాలు తగ్గాయి. కెరీర్ ప్రశ్నార్థకంలో పడిపోయింది. ఇదే సమయంలో అమెని వెతుక్కుంటూ వచ్చిన అవకాశం మహా సముద్రం ఆర్ఎక్స్ 100 ఫేమ్ అజయ్ భూపతి చేస్తున్న మల్టీ స్టారర్ కావడం.. ఇందులో హీరో శర్వానంద్ తో కలిసి చాలా కాలం తరువాత సిద్ధార్థ్ తెలుగులో రీ ఎంట్రీ ఇస్తుండటంతో ఈ మూవీపై అంచనాలు నెలకొన్నాయి. అనుకి తోడు ఇందులో అదితీరావు హైదరీ కూడా హీరోయిన్గా నటిస్తోంది. ద్విభాషా చిత్రంగా రూపొందుతున్న ఈ మూవీ అనుని కెరీర్ కష్టాల మహాసముద్రం దాటిస్తుందా? అని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ మూవీతో తన క్రేజ్ని పెంచుకోవడానికి తాజాగా అను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన హాట్ హాట్ ఫొటోలు ఆకట్టుకుంటున్నాయి. ఆరెంజ్ కలర్ గౌన్ లో యెద ఎత్తులని చూపిస్తూ కుర్రకారుని హృదయాల్ని చిత్తు చేస్తోంది. థై షో చేస్తూ వైట్ డ్రెస్ లో అను చేస్తున్న హంగామా మతిపోగొడుతోంది.

కుర్రహీరోతో ప్రేమాయణం నిజమా?

ఇటీవల అనూ ఇమ్మాన్యుయేల్ టాలీవుడ్ కి చెందిన ఓ యువహీరోతో ప్రేమలో ఉందని ప్రచారమైంది. ఈ ప్రచారానికి తోడు ఫీలింగ్ బ్లూ! అంటూ తన మనసులో గాయాన్ని మొన్నటికి మొన్న బయటపెట్టే ప్రయత్నం చేయడంతో అందరూ డౌట్ పడ్డారు. ఒకవేళ అనూ ప్రేమలో పడిందా? ప్రేమలో ఉంటే ఆ విషయాన్ని ఎందుకని దాస్తోంది? అంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి. అన్నట్టు సహజీవనం నేపథ్యంలో అనూ ప్రేమ కాదంట అనే మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో అల్లు శిరీష్ కథానాయకుడు. ఇటీవల రిలీజ్ చేసిన రొమాంటిక్ లుక్ కి స్పందన బావుంది. అన్నట్టు అనూ ఫీలింగ్ బ్లూ అనగానే ..ఏమైంది అంటూ వెంటపడుతున్నారు ఫ్యాన్స్! మరి వాళ్లందరికీ ఏమని సమాధానమిస్తుందో ఏమిటో...! ఇంతకీ అనూ ప్రేమాయణం నిజమేనా?

# ఒకేసారి ఒకే సమయంలో ఇద్దరు హీరోలు పొగడ్తలు!



ఒంటి చేత్తో పది పనులు చక్కబెట్టడంలోనే కాదు.. ఒకే సమయంలో రెండు ప్రెస్ మీట్లు మ్యానేజ్ చేయడంలోనూ సవ్యసాచిలా నేర్పరితనం చూపించింది మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా. ఇంత బిజీలో నాకెందుకులే అనుకునే బాపతు తత్వానికి భిన్నంగా తమన్నా తన సినిమా ప్రచార బాధ్యత తనకే ఉంది! అన్న తీరుగా ప్రవర్తించి అందరినీ మురిపించింది. అసలు సినిమా ప్రచారానికి వచ్చేందుకు అంగీకరించని కథానాయికలు ఉన్న చోట తమన్నా నేర్పరితనం మంచితనం ప్రశంసలందుకుంది. వివరాల్లోకి వెళితే..తనదైన అందం నటనతో రెండు దశాబ్దాలుగా మెరిపిస్తున్న మిల్కీ వైట్ బ్యూటీ ఇటీవల వరుస చిత్రాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. తమన్నా మంచి నటిగా డ్యాన్సర్ గా మాత్రమే కాదు.. అన్నింటికన్నా గొప్ప ప్రొఫెషనల్. చేసే పనిలో నిబద్ధతను అలాగే తన పని తీరును తరచుగా స్టార్ హీరోలు కూడా ప్రశంసిస్తుంటారు. ఇప్పుడు ఒకేసారి సవ్యసాచిలా రెండు సినిమాల ప్రమోషన్స్ కి ఎటెండై ఆశ్చర్యపరిచింది. మాస్ట్రో బృందం ఓ వైపు సీటీమార్ బృందం మరోవైపు నిన్న సాయంత్రం ఒకే సమయంలో ప్రచార వేదికలను నిర్వహించాయి. ఈ రెండు సినిమాల్లో తమన్నా హీరోయిన్ కాగా తను ఏ ఈవెంట్ లో పాల్గొంటుందో అని చాలా మంది ఆశ్చర్యపోయారు. కానీ ఇక్కడే తన నిబద్ధత ఏంటో ప్రూవ్ అయ్యింది. మిల్కీ మొదట మాస్ట్రో ఈవెంట్ లో పాల్గొంది. ఆపై సీటీమార్ ఈవెంట్ కు వెళ్లింది. అన్నిచోట్లా తన సినిమాలను ప్రమోట్ చేసింది. ఒకరికి ప్రచారం ఒకరికి అన్యాయం చేయకుండా బ్యాలెన్స్ చేసింది తమన్నా. తన రెండు సినిమాలకు ఆమె వృత్తి నైపుణ్యాన్ని నిబద్ధతను జోడించి అందరినీ మెప్పించింది. ఇప్పుడు ఒకేసారి ఒకే సమయంలో ఇద్దరు హీరోల ప్రశంసలు అందుకుంది తమన్నా. అంధాధున్ సినిమాలో టబు పోషించిన పాత్రను ధైర్యంగా ఎంచుకున్నందుకు తమన్నాని మాస్ట్రో ప్రచార వేదికపై కథానాయకుడు నితిన్ ప్రశంసించగా.. పాటల్లో డ్యాన్స్ చేస్తున్నప్పుడు తనకు చెమటలు పట్టేలా చేసిన ప్రతిభావంతులు అంటూ గోపీచంద్ తమన్నాని ప్రశంసించారు. ఇంతకుముందు సైరా ప్రచార వేదికపై మిల్కీ వైట్ బ్యూటీ ప్రతిభను మెగాస్టార్ ప్రశంసించిన సంగతి తెలిసిందే.

# సుకుమార్- కొరటాల తరహాలో గురూజీ..!



టాప్ డైరెక్టర్ లుగా నేమ్.. ఫేమ్ పొందిన తరువాత చాలా మంది దర్శకులు కొత్త బాధ్యతల్ని తీసుకుంటూ మరో దర్శకుడికి అవకాశం ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ జాబితాలో ఇప్పటికే లెక్కల మాస్టారు సుకుమార్.. అభ్యుదయ చిత్రాల దర్శకుడు స్టార్ డైరెక్టర్ కొరటాల శివ చేరిన విషయం తెలిసిందే. సొంతంగా నిర్మాణ సంస్థలని ప్రారంభించి ఇప్పటికే వీరు ఇతర దర్శకులకు తమ శిష్యులకు అవకాశాలు ఇచ్చారు.. ఇస్తున్నారు. ఇదే బాటలో గురూజీ.. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కూడా నడవబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. సూర్యదేవర నాగవంశీకి చెందిన సితార ఎంటర్ టైన్ మెంట్స్ తో కలిసి దర్శకుడు త్రివిక్రమ్ నిర్మాణ భాగస్వామిగా వ్యవహరించబోతున్నారు. సమర్పకుడిగానే కాకుండా నిర్మాతగానూ త్రివిక్రమ్ వ్యవహరించబోతున్నారు. అయితే బయటికి మాత్రం నిర్మాతగా త్రివిక్రమ్ సతీమణి పేరు వుంటుందట. సితార ఎంటర్ టైన్ మెంట్స్ తో కలిసి త్రివిక్రమ్ భాగస్వామ్యంలో నిర్మించబోయే తొలి చిత్రాన్ని జాతిరత్నాలు ఫేమ్ నవీన్ పొలిశెట్టితో వుండబోతోంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడబోతోంది. ఇటీవల జాతిరత్నాలు చిత్రంతో బ్లాక్ బస్టర్ హిట్ ని సొంతం చేసుకున్న నవీన్ పొలిశెట్టి ఈ మూవీ తరువాత సితార ఎంటర్ టైన్ మెంట్స్ తో కలిసి వర్క్ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. సితార ఎంటర్ టైన్ మెంట్స్ తో కలిసి ఈ మూవీని త్రివిక్రమ్ కు చెందిన నిర్మాణ సంస్థ ఫ్యార్చ్యూన్ ఫోర్ నిర్మాణ భాగస్వామిగా వ్యవహరించనుంది. రాజమండ్రిలో ఇప్పటికే ఫ్యార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పేరుతో త్రివిక్రమ్ కు సినిమా థియేటర్ కూడా వుండటం తెలిసిందే. నవీన్ పొలిశెట్టి మూవీతో త్రివిక్రమ్ నిర్మాణ భాగస్వామిగా మారుతుండటంతో అంతా ఆల్ ది బెస్ట్ గురూజీ అంటున్నారు.

స్క్రిప్టు- దర్శకత్వ పర్యవేక్షణతో బిజీ


త్రివిక్రమ్ ఇటీవల తాను చేసే సినిమాలకే కాదు.. తన శిష్యులు స్నేహితుల చిత్రాలకు స్క్రిప్టు పనులు పర్యవేక్షిస్తున్నారు. అలాగే దర్శకత్వ పర్యవేక్షణ బాధ్యతలతోనూ బిజీ. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కి త్రివిక్రమ్ స్క్రిప్ట్ లంటే విపరీతమైన నమ్మకం. ఇద్దరు స్నేహితులు కావడం..త్రివిక్రమ్ గొప్ప రైటర్ కావడంతో పవన్ అతన్ని ఎక్కువగానే నమ్ముతారు. అందుకే ఇటీవల పింక్- భీమ్లా నాయక్ స్క్రిప్టులకు త్రివిక్రమ్ పర్యవేక్షకుడిగా ఉన్నారు. ఆయన మాటలు కూడా అందిస్తున్నారు. బాలీవుడ్ సినిమా పింక్ చిత్రాన్ని వకీల్ సాబ్ టైటిల్ తో రీమేక్ చేసిన సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి దర్శకత్వం వహించింది వేణు శ్రీరామ్. కానీ కథలో మార్పులు చేర్పులు చేసింది త్రివిక్రమ్ అని ప్రచారంలో ఉంది. ఆ సినిమా మంచి సక్సెస్ అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం పవన్ సాగర్ చిత్రం దర్శకత్వంలో మలయాళం సినిమా అయ్యప్పనుం కోషియమ్ ని భీమ్లా నాయక్ టైటిల్ తో రీమేక్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విషయంలో త్రివిక్రమ్ భాగస్వామ్యం పబ్లిక్ గానే ఉంది. వకీల్ సాబ్ విషయంలో పైపైన టచ్ అప్ లు ఇచ్చి పేరు వేసుకోకపోయినా భీమ్లా నాయక్ కి మాత్రం డైరెక్ట్ గా స్క్రీన్ న్ ప్లే అందిస్తున్నారు త్రివిక్రమ్. ఇంకా దర్శకత్వ పర్యవేక్షణ కూడా ఆయనే. సాగర్ చంద్ర ట్యాలెంటెడ్ అయినా దర్శకుడిగా ఇప్పుడిప్పుడే ఎదుగుతున్నాడు కాబట్టి త్రివిక్రమ్ బ్యాకప్ ప్లస్ అవుతుందని భావిస్తున్నారు. తాజాగా మాటల మాంత్రికుడు మరో అడుగు ముందుకేసి ఏకంగా క్రియేటివ్ మేకర్ క్రిష్ కి కొన్ని విషయాల్లో సాయపడుతున్నట్టు టాక్ వినిపించింది. ప్రస్తుతం పవన్ క్రిష్ దర్శకత్వంలో హరి హర వీరమల్లు అనే పిరియాడిక్ చిత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భారీ పోరాట సన్నివేశాలే ఉన్నాయి. వీటిలో కొన్ని మార్పుల బాధ్యతల్ని త్రివిక్రమ్ కి అప్పగించినట్లు టాక్ వినిపిస్తోంది.

# థియేటర్లలో మాత్రమే రిలీజ్ చేయాల్సిన సినిమా

డార్లింగ్ ప్రభాస్ - సైఫ్ అలీఖాన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న చిత్రం ఆదిపురుష్ 3డి. తానాజీ 3డి ఫేం ఓంరౌత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో ప్రభాస్ శ్రీరాముడిగా నటిస్తుండగా.. కృతి సనోన్ సీతగా నటిస్తోంది. లక్ష్మణుడిగా సన్నీసింగ్.. రావణుడిగా సైఫ్ అలీఖాన్ నటిస్తున్నారు. దాదాపు 400 కోట్ల బడ్జెట్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్ తో రూపొందించనున్నారు. 2022లోనే ఈ సినిమా రిలీజ్ కానుంది. అయితే ఈ సినిమాని థియేటర్లలో రిలీజ్ చేస్తారా లేదా ఓటీటీలో రిలీజ్ చేస్తారా? ప్రస్తుత పరిస్థితిలో టీసిరీస్ సహా నిర్మాతల ఆలోచన ఎలా ఉంది? అన్నదానికి సరైన ఆన్సర్ లేదు ఇంతకాలం. తాజాగా ఓ సమావేశంలో సైఫ్ కి ఇదే ప్రశ్న ఎదురైంది. దీనికి అతడు ఆన్సర్ ఇచ్చారు. ఈ భారీ చిత్రాన్ని ఓటిటి లో విడుదల చేయలేమని సైఫ్ ఖాన్ చెప్పారు. ఆదిపురుష్ 3డిని అత్యంత భారీ బడ్జెట్ తో రూపొందిస్తున్నారని ఓటీటీలో విడుదల చేసే ఉద్దేశం దర్శకనిర్మాత ఓం రౌత్ కు లేదని అన్నారు. ఆదిపురుష్ అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్స్ .. అసాధారణ పనితనం కలిగి ఉన్న పెద్ద మూవీ. ఈ చిత్రం థియేటర్లలో తప్ప ఎక్కడా విడుదల చేయలేరు. మేకర్స్ దానిపై చాలా ఆలోచించాల్సి ఉంటుంది. సినిమా థియేటర్లు పూర్తిగా పనిచేసే వరకు ఆగాల్సిందే అని సైఫ్ ఖాన్ పునరుద్ఘాటించారు. ఓం రౌత్ పై ప్రశంసల వర్షం కురిపించిన సైఫ్ అతడిని గొప్ప పనిమంతుడిగా అభివర్ణించారు. మొఘల్-ఇ-అజామ్ ఫేమ్ కె ఆసిఫ్ తో ఓంరౌత్ ని పోల్చాడు. ఓం రౌత్ కె ఆసిఫ్ పునర్జన్మ. అతను కనిపించని చరిత్రను విజువలైజ్ చేసి ప్రేక్షకులకు అందిస్తున్నాడు. ఆదిపురుష్ గొప్ప అంశాలతో విలక్షణమైనది. దర్శక రచయిత .. మొత్తం సృజనాత్మక సంస్థ గొప్ప పని చేస్తోంది. ఈ సినిమాకి పనిచేసిన వారిలో అందరూ ఉన్నత విద్యావంతులే అయినందున అతను ఆదిపురుష్ గురించి కనీసం ఆందోళన చెందలేదు అని వివరణ ఇచ్చారు. ఓంరౌత్ తెరకెక్కించిన ప్రారంభ చిత్రం తానాజీ 3డి అద్భుత విజయం సాధించింది. వీఎఫ్ ఎక్స్ బేస్డ్ లో అసాధారణ పనితనంతో మెస్మరైజ్ చేసిన ఘనుడు ఓంరౌత్. అందుకే అతడికి వెంటనే ప్రభాస్ ఆఫర్ ఇచ్చారు. ఈ సినిమాకి ఎంచుకున్న క్యాస్టింగ్ కానీ సాంకేతిక నిపుణులు కానీ అసాధారణ పనిమంతులు. అవతార్ సాంకేతిక నిపుణులను ఈ మూవీకోసం ఉపయోగిస్తున్నారని కథనాలొచ్చాయి.

ప్రభాస్.. సైఫ్ సాహసాలు అన్నీ ఇన్నీ కావు!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఆదిపురుష్ 3డి బాలీవుడ్ ఎంట్రీ మూవీ కానుంది. తెలుగు..హిందీ భాషల్లో చిత్రాన్ని తెరకెక్కించి ఇతర అన్ని దక్షిణాది భాషల్లో అనువాద రూపంలో రిలీజ్ చేస్తారు. ఇతిహాసం




రామాయాణం ఆధారంగా చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రభాస్ ఆదిపురుష్ పాత్రలో నటిస్తున్నారు. సైఫ్ అలీఖాన్ లంకేష్ పాత్రలో కనిపించనున్నారు. మిగతా నటుల్ని పక్కనబెడితే ప్రభాస్.. సైఫ్ మధ్య కీలక సన్నివేశాల కోసమే బోలెడంత రిస్క్ చేయాల్సి ఉంది. ప్రభాస్.. సైఫ్ అనగానే పాన్ ఇండియా స్టార్ డమ్ బాక్సాఫీస్ వసూళ్లపై ఒక నమ్మకం. జాతీయ స్థాయిలో వారికి ఉన్న గుర్తింపు సినిమాకు ప్లస్ కానుంది. ఇప్పటికే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్ 60 రోజుల పాటు రాముడు గెటప్ లోనే చిత్రీకరణలో పాల్గొంటున్నారని కథనాలు రాగా సైఫ్ పాత్రకు ఇంచుమించు అంతే శ్రమ ఉండనుంది. రామాయణాన్ని రచించిన వాల్మికి రాముడి పాత్రకు రావణుడి పాత్రకు రామాయణంలో ఇచ్చిన ప్రాముఖ్యత అలాంటిది . రచన మొదలైన దగ్గర నుంచి చివరి వరకూ రామనామ స్మరణ చేస్తూ వాల్మీకి ఈ కథనాన్ని పూర్తి చేశారు. ప్రతీ పేజీలోనూ రాముడి ఔన్నత్యం కనిపిస్తుంది. అంటే సినిమాలో ప్రభాస్ పాత్ర ఎంత కీలకంగా ఉండబోతుండగా.. లంకేయుడిగా సైఫ్ పాత్ర సమతూగుతుంది. రాముడిలోని సెన్సిబుల్ అంశాలతో పాటు.. యుద్ధ విన్యాసాల్లో రాముడి శౌర్యాన్ని లంకేయుని అసాధారణ మాయా పాఠవాన్ని తెరపై అదే స్థాయిలో హైలైట్ చేయబోతున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం సినిమా షూటింగ్ దశలో ఉంది. చిత్రీకరణ కొన్ని నెలలు పాటు సాగనుంది. అన్ని పనులు పూర్తిచేసి 2022 ఆగస్ట్ 14న రిలీజ్ చేయాలని చూస్తున్నారు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com